DATE: 15-02-2022

prajamantalu, Jagitial

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

prajamantalu.com

సంపుటి (Volume) : 2
సంచిక (Issue) : 233

పేజీలు - 10
వెల: రూ 5/-

మంగళవారం

15 ఫిబ్రవరి, 2022

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,





స్వర్ణ రామానుజులకు ప్రాణప్రతిష్ఠ
ముగిసిన సహస్రాబ్ది ఉత్సవాలు

2లో



మాణిక్కం ఠాకూర్‌కు స్ట్రాంగ్ కౌంటర్

ఎవరి దయాదాక్షిణ్యాలతో తెలంగాణ రాలేదన్న కవిత

2లో



కుప్పకూలిన అంతర్జాతీయ, దేశీయ

## మార్కెట్లు

### ₹8.5 లక్షల కోట్లు హుష్‌కాకి

- 1700 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్
- 532 పాయింట్లు నష్టపోయిన నిఫ్టీ

**ముంబై,ఫిబ్రవరి 14:** రష్యా-ఉక్రెయిన్ దేశాల మధ్య యుద్ధమేఘాలు కమ్ముకుంటున్నాయి. ఉక్రెయిన్ మూడు వైపుల నుంచి రష్యా బలగాలు చుట్టుముట్టడంతో పరిస్థితులు మరింత దిగజారిపోయాయి. అమెరికాతో పాటు యూరప్ దేశాలు శాంతి కోసం ప్రయత్నిస్తున్నాయి. రష్యా ఉక్రెయిన్ మధ్య నెలకొన్న యుద్ధభయంతో అంతర్జాతీయ మార్కెట్లు కుప్పకూలాయి. వాటి ప్రభావం దేశీయ మార్కెట్లపై కూడా పడింది. సోమవారం రోజున

- మిగతా 2లో

పీఎస్ఎల్వీ సి- 52 ప్రయోగం

## విజయవంతం

శ్రీహరికోటనుంచి ప్రవేశ పెట్టిన మూడు రాకెట్లు

నిర్ణీత కక్షలోకి దూసుకెళ్లినట్లు ఇస్రో ఛైర్మన్ ప్రకటన

శాస్త్రవేత్తలను అభినందించిన ప్రధాని మోడీ, సీఎం జగన్



**శ్రీహరికోట,ఫిబ్రవరి 14:** భారత అంతరిక్ష రంగంలో మరో అద్భుతానికి ముందడుగు పడింది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో చేపట్టిన వాహననౌక పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ -సి52 విజయవంతమైంది. సోమవారం ఉదయం 5.59 గంటలకు రాకెట్

- మిగతా 2లో

దేశంలో ఆదర్శ పథకాల ఘనత

# కేసీఆర్‌దే



- విపక్షాల పనిలేక, పసలేని విమర్శలు
- పేదల ఆత్మగౌరవం కోసం డబుల్ ఇళ్లు
- ప్రభుత్వం ఉచితంగా నిర్మించి ఇస్తోంది
- ఇవ్వరు కూడా రూపాయి చెల్లించాల్సిన అసవరం లేదు
- ముస్తాబాద్‌లో డబుల్ ఇళ్లను ప్రారంభించిన మంత్రి కేటీఆర్

**కరీంనగర్,ఫిబ్రవరి 14:** దేశంలో ఆదర్శవంతమైన పథకాలు తెచ్చిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందని మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కెటిఆర్ తెలిపారు. డబుల్ ఇళ్లకు ఎవ్వరు కూడా రూపాయి ఇవ్వక్కర్లేదన్నారు. ఇవి పేదలకు ఫ్రీగా అందచేస్తున్నామని అన్నారు. పేదలు ఆత్మగౌరవంతో బతకాలనే తాము ఉచితంగా ఇళ్లను

- మిగతా 2లో

మరో 54 చైనా యాప్‌ల

## నిషేధం

- కేంద్ర హోం మంత్రిత్వశాఖ నిర్ణయం
- చైనా యాప్‌లను నిషేధించడం రెండోసారి



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 14:** చైనా యాప్‌ల విషయంలో భారత్ మరోసారి కీలక నిర్ణయం తీసుకుంది. ఇంతకు ముందు సెక్యూరిటీ కారణాలు చూపుతూ గత సంవత్సరం జూన్ లో 59, సెప్టెంబర్ లో 118 యాప్ లను బ్యాన్ చేసింది. తాజాగా మరో సారి 54 చైనాకు చెందిన యాప్ లను బ్యాన్ చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దేశ భద్రతకు ముప్పుగా పరిణమించే 54 చైనీస్ మొబైల్ అప్లికేషన్‌లపై

- మిగతా 2లో

సమాఖ్య స్ఫూర్తిని

# బలోపేతం చేద్దాం

### కలసికట్టుగా కేంద్రంపై పోరాడుదాం

### రాజ్యాంగ వ్యతిరేక చర్యలను అడ్డుకుందాం

### సీఎం కేసీఆర్‌తో మమత ఫోన్ సంభాషణ

**కోల్‌కతా,ఫిబ్రవరి 14 :** దేశ సమాఖ్య స్ఫూర్తిని కాపాడుకోవడానికి కలసి పనిచేద్దామని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అన్నారు. అలాగే కేంద్రంలోని మోడీ ప్రభుత్వ రాజ్యాంగ వ్యతిరేక చర్యలను అడ్డుకుందామని అన్నారు. సోమవారం తెలంగాణ సీఎం కేసీఆర్‌తో ఆమె ఫోన్‌లో మాట్లాడారు. దేశ సమాఖ్యా స్ఫూర్తిని పరిరక్షించుకోవాలని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ఉత్తర్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా సమాజ్‌వాదీ పార్టీకి మద్దతుగా మమతా బెనర్జీ ఇటీవల ప్రచారం నిర్వహించారు. ఏ అసెంబ్లీ స్థానంలోనూ అఖిలేశ్ యాదవ్ పార్టీ బలహీనం కావద్దొనే ఉద్దేశంతోనే అక్కడ పోటీకి దిగలేదన్నారు. ముఖ్యంగా జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని యూపీ ఎన్నికల్లో పోటీ చేయకూడదని నిర్ణయించామని చెప్పారు. ఇక తొలిదశ ఎన్నికల్లో భాగంగా అఖిలేశ్ యాదవ్ పార్టీ 37 స్థానాల్లో

- మిగతా 2లో



నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాలకు అర్బన్ డెవలప్‌మెంట్

## అథారిటీ

ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్ర ప్రభుత్వం

అథారిటీల నిర్వహణకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కమిటీ

**హైదరాబాద్,ఫిబ్రవరి 14:** నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాలకు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలు ఏర్పాటయ్యాయి. నల్లగొండ మున్సిపాలిటీతో పాటు 42 శివారు గ్రామాలను కలిపి 'నీలగిరి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ', మహబూబ్‌నగర్, జడ్చర్ల, భూత్పూర్ మున్సిపాలిటీలు, పరిసర ప్రాంతాల్లోని 142 గ్రామలతో 'మహబూబ్‌నగర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ'ని

- మిగతా 2లో

## ప్రజానాడి




సర్జికల్ స్ట్రైక్స్‌పై వ్యాఖ్యలు

# బాధ్యతారాహిత్యం



- సాయుధ దళాలను అవమానించడం దురదృష్టకరం
- సీఎం కేసీఆర్‌పై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఫైర్!
- జవాన్ల త్యాగాలను కించపరచడం దారుణం
- ఉగ్రవాది మసూద్ అజహర్ చెబితే నమ్ముతారా
- కమ్యూనిస్టులను కలిశాక చైనాపై కేసీఆర్‌కు ప్రేమపెరిగింది
- టెన్‌జన్‌పథ్ స్క్రిప్ట్ ఫాలో అవుతున్న కేసీఆర్
- మండిపడ్డ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్

**హైదరాబాద్,ఫిబ్రవరి 14:** తెలంగాణలో అధికార టీఆర్ఎస్ విపక్ష బీజేపీల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. గులాబీ దళపతి కేంద్రం సర్కార్ లక్ష్యంగా సమరశంఖం పూరించారు. టీఆర్ఎస్ యుద్ధం చేస్తామంటే మేం రెడీ అంటున్నారు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి. సర్జికల్ స్ట్రైక్స్‌పై కేసీఆర్ చేసిన

- మిగతా 5లో

## కెసిఆర్ జగిత్యాల జిల్లా పర్యటన

### -సభా స్థలాన్ని పరిశీలించిన నాయకులు

**జగిత్యాల ఫిబ్రవరి 14 (ప్రజా మంటలు) :**



జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యలయ సముదాయాన్ని ప్రారంభించడానికి వస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ సభ ఏర్పాట్లపై జిల్లా పార్టీ అధ్యక్షులు కె. విద్యాసాగర్ రావు ఆధ్వర్యంలో ఏర్పాట్లను పరిశీలించారు. ప్రారంభోత్సవం తరువాత ఏర్పాటు చేసే బహిరంగ సభ కోసం పార్టీ కార్యలయం ప్రక్కన ఉన్న స్థలాన్ని పరిశీలించారు.

- మిగతా 5లో

### కుప్పకూలిన అంతర్జాతీయ, దేశీయ

# మార్కెట్లు

మొదటిపేజీ తరువాయి..

సెన్సెక్స్ 1700 పాయింట్లు నష్టపోయింది. నిఫ్టీ 17 వేల పాయింట్ల నుంచి 16900కి చేరింది. మార్కెట్లు అనుకూలంగా లేకపోవడంతో అన్నిరంగాల్లో షేర్ల అమ్మకాలు భారీగా జరిగాయి. షేర్ల అమ్మకాలు వెల్లువెత్తడంతో మదుపరుల సంపద రూ. 8.5 లక్షల కోట్లు ఆవిరైంది. దేశీయంగా మార్కెట్ పతనానికి రష్యా ఉక్రెయిన్ మధ్య నెలకొన్న పరిస్థితులు, ఏక్షణంలో అయినా యుద్ధం జరిగే అవకాశం ఉందని వస్తున్న వార్తలు, అమెరికాలో నెలకొన్న ద్రవ్యోల్బణం,



క్రూడాయిల్ ధరలు పెరగడం, అంతర్జాతీయంగా మార్కెట్లు నష్టాల్లో ఉండటం, ఆసియా మార్కెట్లు సైతం ఇదే బాటలో నడవడంతో దేశీయంగా స్టాక్ మార్కెట్లు ఒక్కసారిగా కుప్పకూలాయి. 2022లో ఈ స్థాయిలో మార్కెట్లు నష్టపోవడం ఇదే మొదటిసారి. ఉదయం 56,943 పాయింట్ల వద్ద భారీ నష్టాల్లో ప్రారంభమైన బీఎస్ఈ సెన్సెక్స్ రోజంతా పడుతూనే ఉంది. ఒక దశలో 56,295 వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 1,747.08 పాయింట్ల నష్టంతో 56,405.84 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 531.95 పాయింట్లు నష్టపోయి 16,842.80 వద్ద స్థిరపడింది. నిఫ్టీలో టాటా కన్సల్టెన్సీ ఒక్కటే లాభాల్లో ముగిసింది. జేఎస్‌డబ్ల్యూ స్టీల్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ ఇన్సూరెన్స్, ఐటీసీ, టాటా స్టీల్, హెచ్‌డీఎఫ్‌సీ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. దాదాపు అన్ని రంగాల షేర్లు నష్టాలు చవిచూశాయి. ఆటో, బ్యాంక్, ఆయిల్ అండ్ గ్యాస్, పీఎస్‌యూ బ్యాంక్, ఫార్మా, ఎఫ్ఎంసీజీ, మెటల్, రియల్టీ, క్యాపిటల్ గూడ్స్ షేర్లు 2-6 శాతం మేర నష్టపోయాయి. బీఎస్ఈ మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు సైతం 3-4 శాతం మేర నష్టపోయాయి.దేశీయ మార్కెట్లలో అమ్మకాలు వెల్లువెత్తడంతో మదుపరుల సంపద ₹8.5 లక్షల కోట్లు ఆవిరయ్యింది. బీఎస్ఈలో నమోదిత కంపెనీల విలువ ₹263 కోట్ల నుంచి ₹255.35 లక్షల కోట్లకు చేరింది. గత రెండు సెషన్లలోనే మొత్తం ₹12.45 లక్షల కోట్ల సంపద హరించుకుపోయింది.

### నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాలకు అర్బన్ డెవలప్‌మెంట్

# అథారిటీ

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వం ఏర్పాటు చేసింది. సోమవారం మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి అర్వింద్‌కుమార్ ఉత్తర్వులు జారిచేశారు. అథారిటీల నిర్వహణకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. నీలగిరి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలో ఆ జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, నల్లగొండ మున్సిపల్ కమిషనర్ వైస్ చైర్మన్‌గా వ్యవహరిస్తారు. నల్లగొండ, నకిరేకల్ ఎమ్మెల్యేలు, స్థానిక సంస్థల ఎమ్మెల్సీతోపాటు అధికారులు సభ్యులుగా ఉంటారు. మహబూబ్‌నగర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలో ఆ జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, మున్సిపల్ కమిషనర్ వైస్‌చైర్మన్‌గా వ్యవహరిస్తారు. స్థానిక ఎమ్మెల్యేలు, అధికారులు సభ్యులుగా ఉంటారు. పట్టణాభివృద్ధి సంస్థల ఏర్పాటుతో నల్లగొండ, మహబూబ్‌నగర్ శివారు ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు పెరగనున్నాయి. మహబూబ్‌నగర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీపై జీవో విడుదల చేసినందుకు సీఎం కేసీఆర్‌కు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మహబూబ్‌నగర్‌లోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మంత్రి.. కర్వెన, ఉదండాపూర్ ప్రాజెక్టులతో మహబూబ్‌నగర్ పర్యాటకంతోపాటు అన్నివిధాలుగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డితో కలిసి జీవో కాపీలను విడుదల చేశారు.

## మాణిక్కం ఠాకూర్‌కు స్ట్రాంగ్ కౌంటర్

**ఎవరి దయాదాక్షిణ్యాలతో తెలంగాణ రాలేదన్న కవిత**

**రాజకీయాలకు అతీతంగా రాహుల్‌కు కేసీఆర్ మద్దతు**

హైదరాబాద్,ఫిబ్రవరి14: తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల కాంగ్రెస్ ఇంఛార్జి మాణిక్కం ఠాగూర్‌పై టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత నిప్పులు చెరిగారు. ఆయన ట్వీట్లకు గట్టిగానే సమాధనం ఇచ్చారు. సీఎం కేసీఆర్‌పై కాంగ్రెస్ ఇంఛార్జి మానిక్కం ఠాగూర్, పీసీసీ చీఫ్ రేవంత్ ట్వీట్లు చేశారు. ఊసరవెల్లి అంటూ ఠాగూర్ ట్వీట్ చేయగా... ఊసర వెల్లికి కేసీఆర్ రోల్ మోడల్ అంటూ రేవంత్



రీట్వీట్ చేశారు. ఎవరి దయాదాక్షిణ్యాల వల్ల తెలంగాణ రాలేదన్నారు. కేసీఆర్, టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన పోరాటం ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. అది గిఫ్ట్ కాదు అని కవిత తేల్చిచెప్పారు. భారతదేశ మాజీ ప్రధాని, అతని కుటుంబాన్ని అస్సాం ముఖ్యమంత్రి హిమంతా బిశ్వ శర్మ అనరాని మాటలు అంటే రాజకీయాలకు అతీతంగా ముఖ్యమంత్రి కేసీఆర్.. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి అండగా నిలబడ్డారు. అది కేసీఆర్ స్థాయి, గొప్పతనం అని కవిత పేర్కొన్నారు. దయచేసి ఇంకోసారి కేసీఆర్ గురించి రాజకీయ ప్రేరేపిత వ్యాఖ్యలు చేసే ముందు ఆలోచించుకోవాలని ఠాగూర్‌కు కవిత సూచించారు. అహింసా మార్గంలో కేసీఆర్ చేపట్టిన పోరాటంలో ప్రజలంతా ఆయనతో కలిసి రావడం, ఆనాడు ప్రభుత్వంలో ఉన్న మీపై ఒత్తిడి పెరగడం వల్ల తెలంగాణ ఇచ్చారు కానీ అది ఎవరి భిక్ష కాదు. ప్రజా పోరాటంలో ఆఖరికి సత్యమే గెలిచింది. భారతదేశ మాజీ ప్రధాని, అతని కుటుంబాన్ని అస్సాం ముఖ్యమంత్రి హిమంతా బిశ్వ శర్మ అనరాని మాటలు అంటే రాజకీయాలకు అతీతంగా గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ రాహుల్ గాంధీకి అండగా నిలబడ్డారు. అది కేసీఆర్ గారి స్థాయి, గొప్పతనం. దయచేసి ఇంకోసారి కేసీఆర్ గారి గురించి రాజకీయ ప్రేరేపిత వ్యాఖ్యలు చేసే ముందు ఆలోచించుకోవాలని ఎమ్మెల్సీ కవిత కౌంటరిచ్చారు.

### పీఎస్ఎల్వీ సి- 52 ప్రయోగం

# విజయవంతం

మొదటిపేజీ తరువాయి..

నింగిలోకి దూసుకుపోయింది. నెల్లూరు జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధవన్ అంతరిక్ష ప్రయోగం కేంద్రం నుంచి దీన్ని చేపట్టారు. మూడు ఉపగ్రహాలతో పాటు ఈవోఎస్-04, ఐఎన్ఎస్-2టీడీ, ఇన్‌స్పైర్ శాట్-1 ఉపగ్రహాలను పీఎస్ఎల్వీ- సీ52 రోదసిలోకి మోసుకెళ్లింది. 1,710 కిలోల ఆర్ఐ(ఈవోఎస్-04), 17.50 కిలోల ఐఎన్ఎస్-2టీడీ..8.10 కిలోల ఇన్‌స్పైర్ శాట్-1 ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. రాకెట్ ప్రయోగం విజయవంతమైందని



ఇస్రో ఛైర్మన్ డాక్టర్ సోమనాథ్ వెల్లడించారు. శాస్త్రవేత్తల కృషి ఫలించిందన్నారు. ఈ సందర్భంగా ఇస్రో శాస్త్రవేత్తలను ఆయన అభినందించారు. భవిష్యత్తు సైన్సు, ప్రయోగాత్మక పేలోడ్స్ కోసం ఐఎన్ఎస్ 2టీడీ ఉపగ్రహం ప్రవేశపెట్టనున్నారు. వ్యవసాయం, అటవీ, నీటి వనరుల సమాచారం కోసం ఆర్ఐశాట్-1 ఉపగ్రహం ప్రవేశ పెట్టనున్నారు. ఇన్‌స్పైర్ శాట్ -1:వ భూమి అయానోస్పియర్ అధ్యయనం కోసం ఇన్స్పైర్ శాట్ -1 ఉపగ్రహం ప్రవేశ పెట్టనున్నారు. ఎన్ఎస్-2టీడీ: భారత్, భూటాన్ సంయుక్తంగా రూపొందించిన ఉపగ్రహం. ఈ ఉపగ్రహ జీవితకాలం ఆరు నెలలు. దీని బరువు 17.5 కిలోలు 25.30 గంటల కౌంట్‌డౌన్ అనంతరం పీఎస్ఎల్‌వీ రాకెట్ ఆర్ఐశాట్-1, ఐఎన్ఎస్-2టీడీ, ఇన్‌స్పైర్‌శాట్-1 ఉపగ్రహాలను నింగిలోకి మోసుకెళ్లింది. అనంతరం 18.31 నిమిషాల తర్వాత ఈ మూడు ఉపగ్రహాలను రాకెట్ క్షక్ష్యలోకి ప్రవేశపెట్టింది. మూడు ఉపగ్రహాలు కూడా వేరు అయి నిర్ణీత కక్ష్యలోకి చేరాయి. ఈ ప్రయోగం మొత్తం నాలుగు దశల్లో పూర్తయింది. ఇస్రో చీఫ్‌గా ఇటీవల నియామకమైన సోమనాథ్ ఆధ్వర్యంలో చేపట్టిన తొలి ప్రయోగం ఇది. ఈఓఎస్ అనేది రాడార్ ఇమేజింగ్ శాటిలైట్. దీన్ని వ్యవసాయం, అటవీ సంరక్షణ, నేల తేమ, హైడ్రాలజీ, వరదల మ్యాపింగ్‌కు సంబంధించి అన్ని వాతావరణ పరిస్థితుల్లో హైక్వాలిటీ ఫొటోలను అందించేలా రూపొందించారు. ఐఎన్ఎస్-2డీ ఉపగ్రహాన్ని భవిష్యత్తు సైన్సు, ప్రయోగాత్మక పేలోడ్స్ కోసం భారత్, భూటాన్ సంయుక్తంగా రూపొందించాయి. ఇస్రో సంస్థ శ్రీహరికోట నుంచి ప్రయోగించిన పి.ఎస్.ఎల్.వి సి 52 ప్రయోగ దృశ్యం పీలేరు ప్రజలను అబ్బురపరిచింది. సోమవారం ఉదయం నెల్లూరు జిల్లా శ్రీహరికోట నుంచి ఈ ప్రయోగం జరిగింది. ఆ సమయంలో పీలేరు బస్టాండులోని ప్రయాణీకులు ఆకాశంలో రాకెట్ నింగిలోకి దూసుకెళుతున్న దృశ్యాన్ని చూసి ఆనందించారు. తమ సెల్ ఫోనుల్లో ఆ దృశ్యాన్ని చిత్రీకరించి సోషల్ మీడియాలో పెట్టి హల్ చల్ చేశారు. పీఎస్ఎల్వి సి-52 మిషన్ విజయవంతం కావడం పట్ల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. అంతరిక్ష శాస్త్రవేత్తలకు అభినందనలు తెలియజేశారు. ఈఓఎస్ - 04 ఉపగ్రహం వ్యవసాయం, అటవీ, తోటలు, నేల తేమ, హైడ్రాలజీ, వరద మ్యాపింగ్ కోసం అన్ని వాతావరణ పరిస్థితులలో అధిక రిజల్యూషన్ చిత్రాలను అందిస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పీఎస్ఎల్వీ సి 52 విజయవతం అవ్వడం పట్ల సీఎం జగన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదలైంది. భూ పరిశీలనా ఉపగ్రహంతో పాటు, రెండు ఇతర ఉపగ్రహాలను విజయవంతంగా కక్షలో ప్రవేశపెట్టడం పట్ల సీఎం అభినందనలు తెలియజేశారు. అభివృద్ధి చెందిన దేశాలతో సమానంగా అంతరిక్ష రంగంలో ఈ విజయం నిలుపుతుందన్నారు. ఇస్రో శాస్త్రవేత్తలను సీఎం ప్రత్యేకంగా అభినందించారు. రానున్న కాలంలో లాంచ్ చేయనున్న ప్రాజెక్టుల కూడా సీఎం జగన శుభాకాంక్షలు అందజేశారు.

# సమాఖ్య స్ఫూర్తిని బలోపేతం చేద్దాం

మొదటిపేజీ తరువాయి..

గెలుపొందుతుందని మమతా బెనర్జీ జోస్యం చెప్పారు. ఇక యూపీ సీఎం యోగీ ఆదిత్యానాథ్ పాలనపై మమతా బెనర్జీ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. 'రైతులు హత్యలకు గురవుతున్నారు. మహిళలను బతికుండగానే కాల్చివేస్తున్న సంఘటనలు అక్కడ చోటుచేసుకుంటున్నాయి. ఆయన యోగీ కాదు ఆయనో భోగి. దేశాన్ని రక్షించాలంటే ముందు ఉత్తర్‌ప్రదేశ్‌ను కాపాడాలి' అని మమతా బెనర్జీ పేర్కొన్నారు. మార్చి 3వ తేదీన యూపీలో మరోసారి పర్యటిస్తానని అన్నారు. తమ పార్టీతో ఏ ప్రాంతీయ పార్టీ కూడా సత్సంబంధాల కోసం ప్రయత్నాలు చేయలేదని కాంగ్రెస్ పార్టీ చెప్పుకోవడం పట్ల టీఎంసీ అధినేత మమతా బెనర్జీ మండిపడ్డారు. 'ప్రతిఒక్కరిని ఒకే వేదికపైకి తీసుకురావడం సెక్యులర్ పార్టీ అని చెప్పుకునే వారి బాధ్యత. కాంగ్రెస్, సీపీఐ(ఎం)ను చేతులు కలపమని వారిని అడిగాను. ఈ విషయంలో చెప్పింది వినకపోతే నేను చేసేదేం లేదు' అని మమతా బెనర్జీ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ వాళ్ల దారిలో వెళితే.. మా దారిలో మేం వెళ్తాం' అని మమతా బెనర్జీ స్పష్టం చేశారు. దుర్మార్గపు చర్యల నుంచి దేశాన్ని విముక్తి చేయాలంటే ఇదే సరైన సమయం అని బెంగాల్ సీఎం అభిప్రాయపడ్డారు.రాజ్యాంగాన్ని బలహీన పరుస్తూ.. భారత్ అధ్యక్ష తరహా ప్రభుత్వం వైపు పయనిస్తోందని మమతా బెనర్జీ వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్‌లతో సంప్రదింపులు జరిపానన్న ఆమె.. దేశ సమాఖ్య వ్యవస్థను రక్షించేందుకు మేమందరం ప్రయత్నాలు చేస్తున్నామని వెల్లడించారు.బెంగాల్‌లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ జయభేరీ మోగించింది. ఈ నేపథ్యంలో ఆమె మాట్లాడారు. సాధారణ ప్రజల బాగు కోసం వినమ్రంగా కలిసి పనిచేయాలని దీదీ పిలుపునిచ్చారు. యూపీ ఎన్నికల్లో టీఎంసీ బరిలోకి దిగలేదని, చాలా విశాలమైన ఉద్దేశంతో ఆ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె చెప్పారు. వారణాసిలో మార్చి 3వ తేదీన జరగనున్న ర్యాలీలో పాల్గొనున్నట్లు దీదీ చెప్పారు. కాంగ్రెస్‌తో ఏ ప్రాంతీయ పార్టీకి కూడా సక్రమైన సంబంధాలు లేవని, ఆ పార్టీ తనదైన శైలిలో వెళ్తుందని, తమ పార్టీ కూడా తమదైన శైలిలోనే వెళ్తోందని ఆమె అన్నారు. సమాఖ్యా ప్రభుత్వం ఏర్పాటు విషయంలో అందరి సహకారం అవసరమని దీదీ తెలిపారు. ఈ నేపథ్యంలో తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్, తెలంగాణ సీఎం కేసీఆర్‌తో తాను మాట్లాడినట్లు మమతా బెనర్జీ తెలిపారు. ఇదిలావుంటే పశ్చిమబెంగాల్ మునిస్పిల్ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్‌కు అనుకూలంగా ఓటు వేసిన ప్రజలకు ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కృతజ్ఞతలు తెలిపారు. ఇది ప్రజా విజయంగా అభివర్ణించారు. ప్రజాసేవే పరమావధిగా రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం పనిచేస్తూనే ఉంటుందని అన్నారు. ఈనెల 12వ తేదీన నాలుగు మున్సిపల్ కార్పొరేషన్లకు ఎన్నికలు జరుగగా, ఆ నాలుగింటినీ టీఎంసీ గెలుచుకుని క్లీన్‌స్వీప్ చేసింది. సిలిగురి, అసాన్ సోల్, బిధాన్‌నగర్, చందన్ నగర్ మున్సిపాలిటీల్లో లెక్కింపు సోమవారం ఉదయం ప్రారంభమైంది. బిదాన్‌నగర్‌లోని 41 సీట్లలో 39 సీట్లను టీఎంసీ గెలుచుకుంది. విపక్ష బీజేపీ, సీపీఐ ఖాతా కూడా తెరవలేదు. కాంగ్రెస్ ఒక సీటు గెలుచుకోగా, ఒక వార్డులో సీపీఎం అభ్యర్థి గెలిచారు. చందన్ నగర్‌లో టీఎంసీ 32 సీట్లకు 31 గెలుచుకుంది. సీపీఎం ఒక వార్డు గెలుచుకుంది. సిలిగురి మున్సిపల్ కార్పొరేషన్ (ఎస్ఎంసీ)లో 47 స్థానాల్లో 37 స్థానాలను టీఎంసీ కైవసం చేసుకుంది. బీజేపీ 5 సీట్లు గెలుచుకోగా, లెఫ్ట్ పార్టీ కేవలం నాలుగు సీట్లు గెలుచుకుంది. కాంగ్రెస్ ఒక సీటు దక్కించుకుంది. అసాన్‌సోల్‌లో 106 స్థానాలకు 66 స్థానాల్లో టీఎంసీ గెలుపొందగా, బీజేపీ 5 సీట్లు దక్కించుకుంది, సీపీఎం, కాంగ్రెస్ చెరో రెండు వార్డుల్లో గెలిచాయి

### దేశంలో ఆదర్శ పథకాల ఘనత

# కేసీఆర్‌దే

మొదటిపేజీ తరువాయి..

నిర్మించి ఇస్తున్నామని అన్నారు. ముస్తాబాద్‌లో రెండు పడక గదుల ఇళ్లను మంత్రి కెటిఆర్ ప్రారంభించారు. దేశానికి దిక్సూచి వంటి కార్యక్రమాలు కెసిఆర్ చేపట్టారని గుర్తు చేశారు. ఇంటింటికి తాగునీరు, 24 గంటల విద్యుత్ సరఫరా కెసిఆర్ దూరదృష్టితోనే సాధ్యమైందన్నారు. త్వరలోనే అర్హులైన పేదలందరికీ రెండు పడక గదుల ఇళ్లు ఇస్తామని వివరించారు. కెసిఆర్ ప్రభుత్వం మాట ఇచ్చిందంటే నిలబెట్టుకుని తీరుతుందన్నారు. గతంలో రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాలపై అందరికీ అనుమానాలు ఉండేవని, ఎవరైనా ఇళ్ల కోసం డబ్బులు అడిగితే ఇవ్వొద్దన్నారు. ఇళ్లు రాని వాళ్లు ఉంటే బాధపడొద్దన్నారు. ప్రతిపక్షాలకు పనిలేక సీఎం



కేసీఆర్‌పై ఇష్టమొచ్చినట్లు ఆరోపణలు చేస్తున్నారని మంత్రి కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్నాయా? దమ్ముంటే చూపించాలని ప్రతిపక్షాలకు కేటీఆర్ సవాల్ విసిరారు. ముస్తాబాద్‌లో డబుల్ బెడ్రూం ఇండ్ల ప్రారంభోత్సవం సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో కేటీఆర్ ప్రసంగించారు. కేసీఆర్ అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఈ దేశానికే దిక్సూచిగా మారుతున్నాయని ఆయన పేర్కొన్నారు. రూ.18 వేల కోట్లతో డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మించుకుంటున్నాం అని తెలిపారు. పల్లె, పట్టణం అనే తేడా లేకుండా.. పేదలు ఉండే ప్రాంతాల్లో ఈ ఇండ్లు నిర్మిస్తున్నాం. ముస్తాబాద్‌లో అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి ఇస్తామన్నారు. కేసీఆర్ ప్రభుత్వం మాట ఇస్తే నిలబెట్టు కుంటుంది అని స్పష్టం చేశారు. గత ప్రభుత్వాల హయాంలో ఒక ఇంటి నిర్మాణం కోసం ముప్పుతిప్పలు పెట్టేవారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పేదలు ఆత్మగౌరవం బతకాలనే ఉద్దేశంతో డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టించి ఇస్తున్నాం. ఈ ఇండ్లు ప్రయివేటు బిల్డర్ కడితే రూ. 20 నుంచి రూ. 25 లక్షల ఖర్చు అయ్యేది. రాజకీయాలకు తావు లేకుండా అర్హులైన వారికి ఇండ్లు కేటాయిస్తున్నాం. కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయి. కేసీఆర్ ప్రభుత్వాన్ని కొందరు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారు. ఏ రాష్ట్రంలోనైనా ఇలాంటి డబుల్ బెడ్రూం ఇండ్లు ఉన్నాయా? దమ్ముంటే చూపించాలని సవాల్ విసిరారు. రైతుబంధు, కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్ లాంటి పథకాలు అమలవుతున్నాయా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉండే అందరికీ విజ్ఞప్తి చేస్తున్నా. కేసీఆర్ మొండి మనిషి. ఆయన ఏ పని చేపట్టిన పూర్తయ్యేదాకా వదలరు.. కాబట్టి ప్రతీ పేద వ్యక్తికి డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి ఇస్తారని కేటీఆర్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో రూ.18 వేల కోట్లతో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలు చేపట్టామని, అతి త్వరలో అందరికీ ఇండ్లు అందజేస్తామని ఆయన వెల్లడించారు. ఒక్క పైసా తీసుకోకుండా ప్రజలకు ఇండ్లు అందిస్తున్నామని, అర్హులైన వారందరికీ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కోసం రూ 8,500 కోట్లు కేటాయించామని ఆయన పేర్కొన్నారు. ప్రతిపక్షాలకు పనిలేక సీఎం కేసీఆర్‌పై ఇష్టమొచ్చినట్లు ఆరోపణలు చేస్తున్నారని కేటీఆర్ అగ్రహం వ్యక్తం చేశారు.

### మరో 54 చైనా యాప్‌ల

# నిషేధం

మొదటిపేజీ తరువాయి..

నిషేధం విధించాలని హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ సిఫార్సు చేసినట్లు అధికారులు సోమవారం తెలిపారు. ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ భారతదేశంలో ఈ యాప్‌ల కార్యకలాపాలను నిషేధిస్తూ అధికారికంగా నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ప్రతికూల భద్రతా ఇన్‌పుట్‌లు రూపొందించబడిన యాప్‌లలో స్వీట్ సెల్ఫీ హెచ్‌డి, బ్యూటీ కెమెరా, మ్యూజిక్ ప్లేయర్, మ్యూజిక్ ప్లస్, వాల్యూమ్ బూస్టర్, వీడియో ప్లేయర్స్ మీడియా అన్ని ఫార్మాట్‌లు, వివా వీడియో ఎడిటర్, నైస్ వీడియో బైడు, యాప్‌లాక్ మరియు ఆస్ట్రాక్రాఫ్ట్ వంటివి ఉన్నాయి. భారతదేశంలో చైనీస్ యాప్‌లను నిషేధించడం ఇది రెండోసారి. జూన్ 2021లో దేశంలోని సార్వభౌమాధికారం, సమగ్రత, భద్రతకు విఘాతం కలిగిస్తున్నాయని పేర్కొంటూ, ప్రముఖ షార్ట్ వీడియో షేరింగ్ ఎ÷-లాట్‌ఫారమ్ టిక్‌టాక్), యూసీ బ్రౌజర్, వీ చాట్‌లతో పాటు బీగో లైవ్‌తో సహా 59 చైనీస్ యాప్‌లను ప్రభుత్వం నిషేధించింది. చైనాతో లడఖ్‌లోని వాస్తవ నియంత్రణ రేఖ వెంట భారతదేశం కొనసాగుతున్న నేపథ్యంలో ఈ రెండు నిర్ణయాలను దేశ ప్రభుత్వం తీసుకుంది. ఏప్రిల్ 2020 నుండి స్టాండ్ ఆఫ్ కొనసాగుతోంది. లడఖ్ నుండి అరుణాచల్ ప్రదేశ్ వరకు చైనాతో భారతదేశం 3,400 కి.మీ పొడవు ఎల్ఏసీని పంచుకుంటుంది. గతంలో గల్వాన్ వ్యాలీలో చైనా సైనికుల దురాక్రమణను అడ్డుకునే సమయంలో 20 మంది సైనికులు వీర మరణం పొందిన తరువాత యాప్ లపై చర్యలు చేపట్టింది. దేశ భద్రకు ముప్పు ఉన్నందున గతంలో టిక్ టాక్, వి చాట్ వంటి ఫేమస్ యాప్ లను కేంద్రం దేశంలో బ్యాన్ చేసిన విషయం మనకు తెలిసిందే. వ్యక్తిగత




సమాచారం సేకరిస్తున్నందున.. అప్పట్లో బ్యాన్ చేసిన వాటిలో 29 ఇంటెలిజెన్స్ ఏజెన్సీల ఇచ్చిన సమాచారం మెరకు బ్యాన్ చేయబడ్డాయి. భారత్ చేపట్టిన యాప్‌ల బహిష్కరణ ప్రపంచ వాణిజ్య సంస్థ చట్టాలకు వ్యతిరేకమని చైనా అభ్యంతరం వ్యక్తం చేసింది. చైనా యాప్‌లపై బ్యాన్ కొనసాగించడంపై భారత్ తన నిర్ణయాన్ని మార్చుకోవాలని పలు మార్లు ఇప్పటికే ఆ దేశం సూచించింది.



## స్వర్ణ రామానుజులకు ప్రాణప్రతిష్ఠ

**ముగిసిన సహస్రాబ్ది ఉత్సవాలు**

**శనివారానికి శాంతి కళ్యాణం వాయిదా**

రంగారెడ్డి,ఫిబ్రవరి14: ముచ్చింతల్‌లో సమతామూర్తి సహస్రాబ్ది వేడుకలు సోమవారం సాయంత్రం ముగిశాయి. ఈ నెల 2న ప్రారంభమైన సహస్రాబ్ది వేడుకలు వైభవంగా కొనసాగాయి. ఇవాళ ఉదయం ముచ్చింతల్ యాగశాలలో మహా పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. 12 రోజుల పాటు నిర్విఘ్నంగా లక్ష్మీనారాయణ మహాయాగం కొనసాగింది. చివరగా పారా గ్లైడర్లతో సమతామూర్తి విగ్రహంపై పుష్పాభిషేకం నిర్వహిం చారు. హోమాలు చేసిన రుత్వికులను చినజీయర్ స్వామి సన్మానించారు. 12 రోజుల పాటు వివిధ హోమాల్లో 5 వేల మంది రుత్వికులు పాల్గొన్నారు. సోమవారం రాత్రికి జరగాల్సిన శాంతి కల్యాణం వాయిదా పడింది. వచ్చే శనివారం 108 ఆలయాల్లో శాంతి కల్యాణం నిర్వహించనున్నారు.



## జనగామ పట్టణ ప్రకృతి వనాలలో గ్రీనరిని మెరుగుపరచాలి

**జనగామ ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** జనగామ పట్టణంలోని నర్సరీ, ప్రకృతి వనాలు, అవెన్యూ ప్లాంటేషన్ లను సోమవారం వరంగల్ రీజినల్ డైరెక్టర్ కమ్ అప్పిలెట్ కమీషనర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ షాహిద్ మసూద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన జనగామ పట్టణంలోని ప్రకృతి వనాలలో గ్రీనరీని మెరుగు పరచాలని, పిల్లలు ఆటల కొరకు వస్తువులు, పరికరాలను ఎర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నర్సింహ్మా, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎస్. అజీద్ పాల్గొన్నారు.

## బృందావనం రిసార్ట్ అధినేతను సన్మానించిన ఎమ్మెల్యే

**కొడిమ్యాల ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా పొలాసలోని పొలస్తేశ్వర స్వామి శివాలయం చైర్మన్ గా ఎన్నికైన నాచుపల్లి లోని బృందావనం అధినేత ఎం.



కొండల్ రావు ని సన్మానించిన చొప్పదండి శాసనసభ్యులు సుంకే రవిశంకర్, ఎంపీపీ మేనేని స్వర్ణలత, జడ్పీటీసీ పునుగోటి ప్రశాంతి, సింగిల్ విండో చైర్మన్ రాజ నర్సింగారావు, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు కృష్ణారావు, టిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు రొడ్డ శరత్, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## జనగామలో మేడారం బస్సు ప్రారంభించిన ముత్తిరెడ్డి

**జనగామ ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలో ని ప్రెస్టన్ ఇన్స్టిట్యూట్ గ్రౌండ్ లో మేడారం జాతర 2022 తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ జనగామ డిపో నుండి మేడారం జాతరకు బస్సులను సోమవారం జనగామ ఎమ్మెల్యే ముత్తి రెడ్డి యాదగిరి రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ లక్ష్మి ధర్మ, ప్రెస్టన్ ఇన్స్టిట్యూట్ కరస్పాండెంట్ బక్క ప్రవీణ్ కుమార్ కౌన్సిలర్లు ప్రయాణికులు పాల్గొన్నారు.





కరీంనగర్ పట్టణం 35వ డివిజన్, 9వ డివిజన్ లలో సిసి రోడ్డు డ్రైనేజీ పనులకు భూమిపూజ చేసిన నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, నగరపాలక సంస్థ కమిషనర్ సేవ ఇస్లావత్, డివిజన్ కార్పొరేటర్ లు బుచ్చిరెడ్డి, ఐలేంధర్ యాదవ్



కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ దంపతులకు శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ప్రసాదాన్ని ఇచ్చిన బీసీ సంక్షేమ, సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, నగర మేయర్ యాదగిరి సునీల్ రావు.



జిల్లా కేంద్రంలో జెడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్ పుట్టినరోజు సందర్భంగా మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపిన టీఆరెఎస్ ఖతర్ యువజన విభాగం అధ్యక్షుడు చింతకుంట మహేందర్. పాల్గొన్న వెంకటేశ్, హరీష్, రాకేష్, రాజు, వినోద్, ఇస్లాం, సలీం, లక్ష్మణ్ తదితరులు



జగిత్యాల రూరల్ మండల అంతర్గాం గ్రామానికి చెందిన అబ్బిడి వినయ్ కుమార్ కు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ. 1,99,000 లు, మరియు వై. కమలకు రూ. 27,500/- విలువగల చెక్కులను లబ్దిదారుల ఇంటికి వెళ్లి స్వయంగా అందజేసిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.

## ఆదివారం, పండుగలకు కార్మికులకు సెలవులు కేటాయించాలి

**కరీంనగర్, ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ కొత్తపల్లి మండల కమిటీ కార్మికుల, ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులకు ఆదివారం, పండగ సెలవులు



కేటాయించాలని, కరీంనగర్ కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి, అనంతరం ప్రజావాణిలో జెసి కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల శంకర్ పాల్గొని అనంతరం మాట్లాడుతూ కార్మికులతో ఆదివారం కూడా సెలవు దినం లేకుండా అధికారులు ప్రజా ప్రతినిధులు ఒత్తిళ్లకు గురి చేసి కార్మికులతో పనులు చేయిస్తున్నారని, ప్రతినెల ఇవ్వాల్సిన సబ్బులు కొబ్బరినూనె, చెప్పులు, ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని సర్పంచులు, కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 23, 24 ,తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేల ఇళ్లను ముట్టడిస్తామని, గ్రామపంచాయతీ కార్మికులకు 30 శాతం ప్రస్తుత విధానంపై అదనంగా పెంచాలని, అయినప్పటికీ ప్రభుత్వం స్పందించకుంటే, కార్మికులు మరోసారి సమ్మె పోరాటానికి వెళ్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కవ్వంపల్లి అజయ్, జిపి యూనియన్ మండల నాయకులు మండల కార్యదర్శి వడ్లూరి లక్ష్మీనారాయణ, పరమేష్, భూమయ్య, రాజమల్లు, మల్లమ్మ, వినోద, నాగలక్ష్మి, బుచ్చమ్మ, రవి, విజయ, రాజవ్వ, లక్ష్మి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి దేశంలో ఏ పార్టీకి లేదు

**అస్సాం సీఎం వ్యాఖ్యలు దేశ సంస్కృతిపై దాడిచేసే విధంగా ఉన్నాయి**

**సీఎం పదవిలో కొనసాగే నైతికత లేదు**

**బిజెపి దేశానికి అందిస్తున్న భావజాలం ఇదేనా?**

**పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విమర్శ**

**జగిత్యాల ప్రతినిధి ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి దేశంలో ఏ పార్టీకి లేదని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన స్వర్గీయ ప్రధానమంత్రి ఇందిరమ్మ మనుమడు, ఎంపి రాహుల్ గాంధీ పై అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ చేసిన వ్యాఖ్యలు ప్రపంచ దేశాలు ఆరాధించే, భారత దేశ సంస్కృతిని గౌరవించే కుటుంబ వ్యవస్థను అవమానపరిచే విధంగా ఉన్నాయని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేశారనే పీసీసీ పిలుపు మేరకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పోలీస్ స్టేషన్ కు వెళ్లి జగిత్యాల పట్టణ సిఐ కోరే కిషోర్ కు అస్సాం ముఖ్యమంత్రి పై చర్యలు తీసుకోవాలని సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ....



రాజ్యాంగం ప్రసాదించడం వల్ల ఉన్నత పదవుల్లో ఉన్నవారు సమాజానికి మేలు చేయాలే గాని ఇటువంటి నీచమైన వాక్యలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి దేశంలో ఏపార్టీకి లేదని చెబుతూ ఈ దేశ సార్వభౌమత్వాన్ని కాపాడిన పార్టీ కాంగ్రెస్ అని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త మోహన్, మాజీ మున్సిపల్లి చైర్మన్ గిరి నాగభూషణం, గాజెంగి నందయ్యా, తాటిపర్తి దేవేందర్ రెడ్డి, బండ శంకర్, కౌన్సిలర్ కండ్లపెల్లి దుర్గయ్య, సిరాజొద్దీన్ మన్సూర్, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేందర్, అల్లాల రమేష్ రావు, పుప్పాల అశోక్, మాజీ ఎంపిపి ధర రమేష్, కొంద్ర జగన్, గుంటి జగదీశ్వర్, మాజీ కౌన్సిలర్ బింగి రవి, చందా రాధాకిషన్, కుర్షిద్, చాంద్ పాషా, బాపురెడ్డి, నేహాల్, కాంగ్రెస్, యూత్ కాంగ్రెసు, ఎన్ఎస్యూఐ నాయకులు పాల్గొన్నారు.

## పొన్నాల జన్మదినం : మేడారంలో ప్రత్యేక పూజలు

**జనగామ ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య జన్మదినం సందర్భంగా మేడారంలో సోమవారం నాడు ప్రత్యేక పూజలు జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించారు.

టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి ధర్మ సంతోష్ రెడ్డి ఆధ



ర్యంలో సమ్మక్క సారక్క తల్లులకు ప్రత్యేక పూజలు చేశారు. టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి ధర్మ సంతోష్ రెడ్డి, జనగామ జిల్లా నాయకులు ఉడత రవి యాదవ్ మాట్లాడుతూ.... టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య కలకలం ఆయురారోగ్యా లతో ఉండాలని, రాబోయే కాలంలో ఉన్నత పదవులు అధి రోహించాలని తల్లులను వేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అల్లం ప్రదీప్ రెడ్డి, బడికె కృష్ణ స్వామి, కట్ట కృష్ణ, లోకుట్ల ప్రవీణ్, కాముని శ్రీనివాస్, జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొన్నే మహేందర్ రెడ్డి, జనగామ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యట క్రాంతి కుమార్, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్ ఒబిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి కర్రె రాజశేఖర్, ఎం.పి.టి.సి చౌదరం సలేంద్ర శ్రీనివాస్, అడవికేశపురం మాజీ సర్పంచ్ నరేందర్, గానుపహాడ్ గ్రామ ఉపసర్పంచ్ రెడ్డబోయిన రవీందర్, మరిగడి గ్రామ ఉప సర్పంచ్ నాగరాజు, మరిగడి గ్రామ శాఖ అధ్యక్షుడు వట్నాల రామకృష్ణ, గానుపహాడ్ గ్రామ శాఖ అధ్యక్షుడు ముక్కెర యాదగిరి, వెంకిర్యాల గ్రామశాఖ అధ్యక్షుడు మద్యాల ప్రసాద్, చౌడారం గ్రామ నాయకులు నర్సింహారెడ్డి, జనగామ మండల సోషల్ మీడియా కన్వీనర్ యసారపు పరుశురాములు, జనగామ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు యాసిన్ వెంకిర్యాల గ్రామ యూత్ అధ్యక్షుడు రాజేందర్ నామాల రాజు, గోపి రాజు పల్లి గ్రామ నాయకులు లింగాల వెంకట్ రెడ్డి, బత్తిని నికిల్, దేవారాయ కరుణాకర్, ఇస్లావత్ శివ పాల్గొన్నారు.

### దళితుల బాగు కోసమే రాజ్యాంగం మార్పు కోరితే

## దళితున్ని ముఖ్యమంత్రిని చెయ్యాలి

**ఏపీ జితేందర్ రెడ్డి**

**కరీంనగర్ ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** రాజ్యాంగ మార్పు పై కెసిఆర్ తన వ్యాఖ్యలను సమర్థించుకునే ముందు దళితులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, ముందు కెసిఆర్ తన పదవికి రాజీనామా చేసి దళితున్ని ముఖ్యమంత్రిని చేయాలని, దళితులకు 3 ఎకరాల భూమి హామీ వెంటనే అమలు చేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకుంటేమంచిదని, లేకుంటే అంబేద్కర్ రాజ్యాంగాన్ని అవమానించిన కెసిఆర్ ను తెలంగాణ నుండి తరిమికొట్టడానికి బడుగు బలహీన వర్గాల ప్రజానీకం సిద్ధం కావాలని మాజీ ఎంపీ బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఏపీ జితేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగాన్ని మార్చాలని కెసిఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ బిజెపి జిల్లా శాఖ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అధ్యక్షతన సోమవారం కరీంనగర్లోని శుభ మంగళ గార్డెన్స్ లో బహుజన వర్గాల ప్రతినిధులు, వివిధ సామాజిక వర్గాల నేతలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి పదవి స్వీకరించేటప్పుడు రాజ్యాంగ పై ప్రమాణం చేసి రాజ్యాంగ విలువలను కాపాడుతానని ప్రజలకు చెప్పి నేడు ఆ రాజ్యాంగాన్నే మార్చలనడం కెసిఆర్ నీతి మాలిన తనానికి నిదర్శనం లాంటిదన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ బేషరతుగా ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని తెలంగాణ సమాజానికి, బడుగు బలహీనవర్గాల అందరికీ అంబేద్కర్ సాక్షిగా క్షమాపణ



చెప్పాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ లు శివరామ కృష్ణయ్య, రామ్ గోపాల్ రెడ్డి, జానపట్ల స్వామి, గాజె రమేష్, ఎన్నం ప్రకాష్, కుల సంఘాలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, సామాజిక సంస్థల ప్రతినిధులు పూసాల సంపత్, కాశీరాం, మేడి రాజవీరు, చీటీ మాధవరావు, రేకం లక్ష్మణ్, నాగుల కనకయ్య, కడారి ఐలయ్య, ఉప్పులేటి లక్ష్మణ్, విజయ్ కుమార్, పాములపర్తి వేణుగోపాల చారి, అప్పాల శ్రీనివాస్ యాదవ్, లక్ష్మయ్య, ఎడ్ల ప్రేమలత, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్ల పెల్లి శ్రీనివాస్ గౌడ్, బత్తుల లక్ష్మీనారాయణ, కళ్లెం వాసుదేవ రెడ్డి, దురిశెట్టి సంపత్, కటకం లోకేష్ మాదుగుల ప్రవీణ్, బండారి గాయత్రి, చొప్పరి జయశ్రీ పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా దళిత బంధు అమలు చేయాలి

**ప్రజావాణిలో కలెక్టర్‌ను కోరిన బిఎస్పీ నేత లింబాద్రి**

**జగిత్యాల ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** నియోజకవర్గ పరిధిలో వందమందికి కాకుండా జిల్లాలోని దళితులందరికి దళిత బంధు పథకం అమలు చేయాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు, న్యాయవాది పుప్పాల లింబాద్రి కోరారు. సోమవారం ప్రజావాణి తిరిగి ప్రారంభం కావడంతో దళిత బందుపై ప్రజావాణిలో కలెక్టరుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం



పుప్పాల లింబాద్రి మాట్లాడుతూ దళిత బంధు స్కీం నియోజకవర్గానికి వంద మందికి కాకుండా జిల్లా వ్యాప్తంగా దళితులు అందరికీ దళిత బంధు స్కీం ఇవ్వాలని 2 పసుపు పంటకు గిట్టుబాటు ధర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్వింటాల్కు 18 వేల రూపాయలు ఇవ్వాలని రైతులు పండించిన పసుపు పంటకు రోగాలు రావడం వల్ల దిగుబడి రాక ఒక పక్క రైతులు ఇబ్బంది పడి ఆత్మహత్యలకు పాల్పడుతుంటే మరోపక్క క్వింటాల్కు ఆరు నుంచి ఏడు వేలు ధర పలకడం వల్ల రైతులు నష్టాలకు పాల్పడుతున్నారని వెంటనే రైతులను ఆదుకోవాలని 3 జగిత్యాల జిల్లా కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీకి స్థలం ఇచ్చినట్టు నేషనల్ పార్టీ అయినటువంటి బహుజన్ సమాజ్ పార్టీ కి స్థలము ఇవ్వాలని వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి చిర్ర శంకర్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల నారాయణ ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి సంపత్ సీనియర్ నాయకుడు నక్క విజయ్ జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షుడు బింగి నరేష్, ఉపాధ్యక్షుడు వేణు నాయకులు గంగాధర్ ప్రసాద్ పలువురు మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అస్సాం ముఖ్యమంత్రి వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** మాజీ ఏఐసీసీ అధ్యక్షులు రాహుల్ గాంధీపై అస్సాం ముఖ్యమంత్రి హిమంతా భీష్మ శర్మ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ, పదవి నుండి భర్తరఫ్ చేయాలని భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మండల అధ్యక్షులు ఉసకోయల ప్రకాష్ ముల్కనూర్ మరియు వంగర పోలీస్ స్టేషన్ లలో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నారగోని నరేందర్ గౌడ్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు వొల్లాల రమేష్, హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ కార్యదర్శి గూడెల్లి ధర్మేందర్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు ఆర్. వెంకట్ రెడ్డి, చిట్కూరి రామచంద్రం, గజ్జల సంజీవ్, గనవేన కొమురయ్య, ఒద్దుల సంపత్, మల్లారం గ్రామ శాఖ అధ్యక్షులు పాతపల్లి సంపత్, కొప్పురు గ్రామ శాఖ అధ్యక్షులు గట్టు ప్రభాకర్, తాళ్లపల్లి సదానందం, పొన్నాల మురళి, మల్లారం గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు పోచంపల్లి రాజిరెడ్డి, గొల్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మోహన్ మౌలానా, మాదుగుల మహేష్, సదానందం, బత్తిని శ్రీను, మర్రి రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయమునకు రూ. 50,116/- విరాళం

**కొడిమ్యాల ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంనకు





కొడిమ్యాల గ్రామానికి చెందిన పోతర్ల మల్లేశం-దేవక్కల సంతానం వెంకటేష్-హరిత ల కూతురు ఓవ్య, మరియు వారి చిన్న కుమారుడు మహేష్ ల కుటుంబం ఆలయమునకు రాజ పోషకులుగా రూ. 50,116/- విరాళముగా అందజేసినారు. దాతలకు అర్చకులు నాగరాజు రమేష్ స్వామి వారికి తీర్థప్రసాదాలు అందజేసి స్వామి వారి మంగళా శాసనాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో దాతలు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



స్వర్గీయ క్యాతం ఆనందం ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి మనుమరాలు, మనుమడు క్యాతం నందకిషోర్, శ్రీలక్ష్మి ప్రసన్న వాల్మీకి ఆవాసానికి మూడు వేల రూపాయల చెక్కును అందజేశారు. పాల్గొన్న క్యాతం వేణుగోపాల్, సంగీత, వూదే కిరణ్ కుమార్ ఆవాసం బాద్యులు మల్లేశం తదితరులు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మంగళపల్లి గ్రామ సమీపంలో ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. ఎస్.ఐ. నవిత తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం జనగామ గ్రామానికి చెందిన మొట్టె రంజిత్ (19) తన బైక్ పై స్వగ్రామం వెళుతుండగా, కారు - బైక్ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బైక్ పై ఉన్న రంజిత్ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు.



## సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ జయంతిలో జేఎస్ఆర్

**హుస్నాబాద్ ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట చౌడు తండాలో సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజు 283 వ, జయంతి ఉత్సవాలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ భోగ్ భండార్ కార్యక్రమంలో సోమవారం వృక్ష ప్రసాద దాత జన్నపు రెడ్డి సురేందర్ పాల్గొన్నారు.



ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జేఎస్ఆర్ మాట్లాడుతూ బంజారా జాతుల కోసం సద్గురు సేవలాల్ ఎంతో సేవ చేశారని, తండాల ఏర్పాటుకు ఎనలేని కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.



జగిత్యాల రూరల్ మండలం బాలపెల్లి గ్రామంలో సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులకు రూ. 1,34,000/- విలువ గల చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేశ్. పాల్గొన్న సర్పంచ్ భూపతి రెడ్డి, ఎంపీటీసీ రెడ్డి రత్న, ఉప సర్పంచ్ గంగారెడ్డి, రవి, కడ మహేష్, నాయకులు, కార్యకర్తలు

# తమ తమ నెలవులు తప్పిన మిత్రులే శత్రువులౌదురు?

రాజకీయ నాయకుల ప్రేమలు, అనుబంధాలు అవ్యాజ్యమైనవి. ఎప్పుడు ఎలా మారుతాయో ఆ భగవంతునికి కూడా తెలియదు. సృష్టికి ప్రతిసృష్టి చేయగల విశ్వామిత్రులు వీరు. నిన్నటి స్నేహితులే నేటి బద్ధ వైరులు. నిన్నటి వైరులు నేటి ప్రాణస్నేహితులు. కాంగ్రెస్ ను నిన్నటి వరకు తిట్టిపోసిన నాయకులకు నేడు కాంగ్రెస్ పై ప్రేమ కలుగుతుంది. ఇప్పుడు జరుగుతున్నా ఐదు రాష్ట్రాల ఎన్నికల తెరుతెన్నులే ఈ మార్పుకు కారణం కావచ్చు. ప్రభా తగ్గిపోతున్న బిజెపికి శత్రువుల సంఖ్య పెరుగుతుంది.

రాజకీయాల్లో ప్రేమ బంధాలు శాశ్వతంగా నిలబడడం లేదు...ప్రేమలు.. బంధాలు..విడిపోవడాలు సాధారణంగా ఉ ంటున్నాయి. ప్రేమికుల దినోత్సవం జరుపుకుంటున్న వేళ.. ఎవరిపై రాజకీయ ప్రేమలు శాశ్వతంగా ఉండవని మాత్రం గుర్తించాలి. ప్రజలు,రాజకీయ నాయకుల మధ్య ప్రేమబంధాలు శాశ్వతంగా ఉండడం లేదు. మోడీనే తీసుకుంటే దేశంపై ప్రేమే చాటుతున్నా..ప్రజలకు మాత్రం ప్రేమకు సంబంధించిన ఫలితాలు కానరావడం లేదు. ప్రజలపట్ల ఆయనది కపటప్రేమేమగానే చూడాలి. ఆదానీ,అంబానీ, కార్పోరేట్ శక్తులపై ఉన్న ప్రేమ బిజెపిలోని పెద్దలపట్ల కూడా ఉండడం లేదు. తాజాగా విశాఖ ఉక్కు కోసం ఫోక్సోతో ప్రేమలో పడ్డారు. అందుకే తమను కూడా ప్రేమించాలన్న విశాఖ ఉక్కు కార్మికుల ను ప్రేమించే అవకాశం లేదని తెగగేసి చెప్పారు. ఆయనకు డిజిన్వెస్ట్ మెంట్ మీద ప్రేమ ఎక్కువ. ప్రైవేట్ రంగంపై ప్రేమ ఎక్కువ. వారంతా బాగా బలపడితే అంతకన్నా ఆనందం ఉండదన్న ఆశతో ప్రేమలో పడ్డారు. ప్రభుత్వరంగాలపై అందుకే ప్రేమను వదులు కుంటున్నారు. ఆయనకు ఎల్ఐసి కన్నా దానిని కొనుగోలు చేసేవారిపై ప్రేమ ఎక్కువ...టాటాల మీద ప్రేమతో ఎయిరిండియాను మళ్లీ వారికే అప్పగించి, విశాల హృదయాన్ని చాటుకున్నారు. అంతెందుకు తనను తీసుకుని వచ్చి..గద్దెనెక్కించిన అద్వానీపైనే ప్రేమను శాశ్వతంగా వదులుకున్నారు.

తనను కాపాడి.. రాజకీయంగా ఉన్నత స్థానానికి తీసుకుని వచ్చినా సరే, ఆయనకు అద్వానీ అంటే ప్రేమ లేదని రుజువు చేసుకున్నారు.. ఎందుకంటే పదవిపై ప్రేమ కారణం గా అద్వానీ లాంటి వారిని రాష్ట్రపతిని చేసే అవకాశం ఉన్నా పక్కన పెట్టారు. అలాగే మురళీ మనోహర్ జోషి తదితర నేతలను కూడా ప్రేమగా పక్కన పెట్టేశారు. కారణం.. వారంతా పెద్దవాళ్లు అయ్యారు కనుక ఇంటికే పరిమితం చేశారు. ఇప్పుడు అమిత్‌షాతో కొనసాగుతున్న ప్రేమకారణంగా ఇద్దరూ కలసి మనదేశ కార్పోరేట్ దిగ్గజాలతో ప్రేమలో పడ్డారు. అందుకే తాను ప్రేమించిన సాగుచట్టాలను పట్టాలకు ఎక్కించేం దుకు రైతులను ఏడాదిగా ఆందోళనకు గురిచేశారు. అలాగని వారిపై ప్రేమ నటించడం కూడా ప్రధాని మోడీకి ఇష్టం ఉండదు. అలాగే తన ప్రేమ అంతా రైతులకోసమే అని చెప్పడం ద్వారా వ్యవసాయ చట్టాల అమలు కోసం ప్రేమపెట్టి పనిచేస్తున్నానని చెప్పి..వారు దారికి రాకవపోవడంతో రద్దుచేయడం ద్వారా ప్రేమను చాటారు.

వివిధ రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతున్న వేళ ఆయనపై ప్రజలు ఎలాంటి ప్రేమను కలిగి ఉన్నారో మార్చిలో తెలియనుంది. రాజకీయంగా ఎవరికి వారు తమ రాజకీయ ఎత్తుగడలతో కూడినే ఇతరులను ప్రేమిస్తున్నారు. దానివల్ల కలిగే లాభాన్ని, ప్రయోజనాలను మాత్రమే ప్రేమిస్తుంటారు. రాజకీయ నాయకుల ప్రేమలు అయితే పలు రకాలుగా ఉంటుంది.అవసరాల మేరకు ఇతరులతో తమకున్న ప్రేమలను మార్చేస్తుంటారు. ప్రధానంగా ప్రభుత్వాలకు ప్రజలపై ప్రేమ ఉండడం లేదు. అంతా స్వార్థంతో కూడిన ప్రేమ మాత్రమే కనిపిస్తోంది. వారికి ఓట్ల ప్రేమ తప్ప మరోటి కానరాదు. ఓట్లు కొల్లగొట్టేందుకు ఎలాంటి ప్రేమనైనా వ్యక్తం చేస్తారు. ఐదురాష్ట్రాల ఎన్నికలను చూస్తుంటే ప్రజలపట్ల అన్ని పార్టీలు ప్రేమలు ఒలకబోస్తున్నాయి.

ఎన్నికల ముందున్న ప్రేమలు ఎన్నికలయ్యాక నిలబడడం లేదు. కులాల వారీగా ప్రేమలను ప్రకటిస్తారు. ప్రజల్లో ప్రేమ ఉన్నట్లు నిరంతరాయంగా నటించడంలో మన నాయకులను మించిన వారు ఉండరు. నిజమైన ప్రేమికుల్లో సైతం అప్పుడప్పుడు కొంత విభేదాలు కనిపిస్తాయేమో కానీ..నాయకుల్లో మాత్రం అలాంటి వైఖరి కనిపించందు.

ఆకాశం దించి అరచేతిలో పెడతామని ప్రమాణం చేస్తారు. మోడీతో చాలామంది రాజకీయ నాయకులు ప్రేమలో పడ్డారు. తెలంగాణ సిఎం కెసిఆర్ ఎలా ఉన్నా మోడీపట్ల ప్రేమానురాగాలతో ఏడేళ్ల బంధం కొనసాగించారు. ఎపి సిఎం జగన్ కూడా కొనసాగిస్తున్నారు. కానీ ఏడేళ్ళ తరవాత కెసిఆర్ ఇప్పుడు మోడీ ప్రేమ అంతా ఉత్తిదే అని తేల్చారు. ఎపిలో జగన్ మాత్రం ప్రజల పట్ల వల్లమాలిన ప్రేమతో ఖజానాను ఊడ్చేశారు. చేతికి ఎముక లేదన్న రీతిలో.. ఉద్యోగు లకు జీతాలు ఇవ్వలేదన్న రీతిలో...అభివృద్ధి పనులకు పైసా ఖర్చు పెట్టలేని రీతిలో ప్రజలతో మమేకం అయ్యారు. ఇంటింటికీ రేషన్ నేరుగా పంపిణీ చేస్తున్నారు.

ప్రతి ఒక్కరి ఖాతాలో కులాలు, మతాల వారీతా నగదు జమ చేస్తూ పోతున్నారు. అంతెందుకు ఒక్క ఆహారం వండి పెట్టడమే తరువాయి.. అన్న రీతిలో అన్నీ ఉచితంగానే ఇస్తామని హామీలు ఇచ్చి ప్రజలపై ప్రేమ కురిపిస్తున్నారు. ఏ పనిచేసినా తమ ప్రేమికులైన ప్రజల కోసమే అని అంటున్నారు.

అయితే సమస్యలపై మాత్రం ప్రేమ కురిపించడం లేదు. అమరాతి రైతులపై ప్రేమ కురింపించడం లేదు. ఎందుకంటే అమరావతి రైతులు చంద్రబాబు ప్రేమలో పడ్డారని కోపం. రైతులు ఆత్మహత్యలుచేసుకుంటున్నా..భూములు కబ్జాలకు గురవుతున్నా ప్రేమను ప్రకటించడం లేదు. విశాఖ ఉక్కుపై జగగన్ ప్రేమ ప్రకటించడం లేదు. మోడీమీద ప్రేమతో దానిని విస్మరించారు. రైతులపై ప్రేమ ఉన్నా..మోడీ ప్రేమ ముందు తక్కువే కనుక వారి పొలాలకు మీటర్లు పెట్టే కార్యక్రమం మొదయ్యింది. నటించడం రాదు కనుక ఇక్కడా నిజమైన ప్రేమను ప్రకటిస్తారు. ఆస్పత్రిలో సమస్యలు ఉ న్నాయంటే అక్కడ ప్రేమ పనిచేయదు. ఫీజులతో విద్యాసంస్థలు తల్లిదండ్రులను వేధిస్తు న్నారంటే పట్టించుకోవడం రాదు. ఎందుకంటే అక్కడ విద్యాసంస్థలు ఇచ్చే నజరానాలతో తల్లిదండ్రలపై ప్రేమచూపించలేక పోతున్నారు. కరోనాతో ప్రజలు చస్తున్నా ప్రేమ ప్రకటించడం లేదు.ఎందుకంటే చచ్చే వారిని ఎవరు మాత్రం ప్రేమిస్తారు.

అక్కడ ప్రేమ వేరుగా ఉంటుంది. ప్రైవేట్ ఆస్పత్రులపై, ప్రైవేట్ విద్యాసంస్థలపై అవ్యాజమైన ప్రేమ ఉంటుంది. అటువైపు ప్రేమ ఉన్నచోట మరోవైపు ప్రేమ చూపడం సాధ్యం కాదు.కనుక మన నాయకులు మిన్నకుంటారు. ఇకపోతే సిఎం కెసిఆర్‌కు మేఘా కృష్ణారెడ్డి, జూపల్లి రామేశ్వరరావుతో పాటు, తన కుటుంబీకులపై అవ్యాజమైన ప్రేమ ఉంటుంది. వారు చేపట్టే పనులపై ప్రేమను పెంచుకుంటారు. అలా వారికి వ్యతిరేకంగా వ్యవహరించే వారిపై ప్రేమను చాటుకోవడం ఆయనకు సాధ్యం కావడం లేదు. తెలంగాణ ఉద్యమంలో ఎందరితోనే ప్రేమగా ఉన్నా వారినందరిని తన ప్రేమకు దూరం చేసుకున్నారు.

తాజాగా మోడీతో కూడా ప్రేమబంధాన్ని తెంచు కున్నారు. ఇకపోతే పాలకులు అందరికీ ప్రైవేట్ విద్యాసంస్థలతోనే ప్రేమ ఎక్కువ. వారి ప్రేమలో పడి అందరినీ మర్చి పోతారు. ఫీజుల కొరడా ఝుళిపిస్తున్న తరుణంలో వస్తున్న ఆర్తనాదాలు వినపడవు. ప్రేమ మైకంలో వారంతా ఇలాంటి వాటిని పట్టించుకోరు. అందుకే ఇటీవల కరోనాతో స్కూళ్లు నడవకున్నా.. క్లాసులు జరగ కున్నా కేజీ నుంచి పిజి వరకు ముక్కుపిండి ఫీజులు కట్టించుకుంటున్నా, ఆ వైపు దృష్టి పెట్టడం లేదు. వీరి రాజకీయ ప్రేమలు ఇలా ఎంతకాలం ఎలా ఉంటాయో కూడా వారికే తెలియదు. రాజకీయ ప్రేమికులారా మీ విశాల హృదయానికి నమో వాక్కులు!




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్.

# చిలుక తెలివి

అనగనగా ఒక ఊళ్ళో అవతారం అనే ధనికుడు ఉ ండేవాడు. అతనికి ఒక కొడుకు, పేరు గోపీ.
ఊళ్లో అందరికంటే ధనికుడిని అనే గర్వంతో తోటివారిని చులకనగా చూసేవాడు. గోపీని ఎవ్వరితోనూ కలవనిచ్చేవాడు కాదు తోటి పిల్లలతో ఆడుకోవడానికి కూడా పంపించేవాడు కాదు.
ఊరి బడి కూడా తానే కట్టించినందువల్ల తోటి పిల్లలతో కూర్చోనివ్వకుండా గోపీకి వేరే కుర్చీ వేయించాడు.
ఆడుకోవడానికీ మాట్లాడడానికీ స్నేహితులెవ్వరూ లేక ఎప్పుడు చూసినా దిగులుగా ఏదో పోగొట్టుకున్న వాడిలా ఉ ండేవాడు గోపీ.
స్నేహితులందరూ సరదాగా కబుర్లు చెప్పుకుంటూంటే 'నేనెప్పటికైనా అలా ఆడుకోగలనా ఎప్పటికైనా?' అనుకుని బాధపడేవాడుగోపీ.
ఒక సెలవు రోజున ఇంటి ఎదురుగా ఖాళీ స్థలంలో, తోటి పిల్లలందరూ ఆడుకుంటూంటే చూస్తున్నాడు గోపీ.



ఇంతలో ఒక చిలుక ఎగురుకుంటూ వచ్చి గోపీ ప్రక్కన వాలింది.
అందమైన చిలుకను చూసి "అబ్బ ఎంత బాగున్నావో" అన్నాడు గోపీ.
"నిజంగానా?" అంది చిలుక .
గబుక్కున ఉలిక్కిపడి "నువ్వు మాట్లాడగలవా?" ఆశ్చర్యంగా అడిగాడు.
"అవును. అద్సరేగానీ నీ తోటివాళ్ళు ఆడుకుంటూంటే వెళ్ళక చూస్తూ కూర్చున్నావేం?" అడిగింది చిలుక.
"నాన్న ఆడుకోనివ్వడు వాళ్ళతో" అని చిలుకకి తన తండ్రి గురించి చెప్పుకొచ్చాడు.
"అయ్యో అలాగా" అని కొంచం సేపు ఆలోచించి "పోనీలే దిగులుపడకు ఇవాల్టినుంచీ నువ్వూ నేనూ స్నేహితులం"
"ఓ నిజంగానా భలే భలే" సంతోషంతో చప్పట్లు కొట్టాడు.
అలా చిలుకకీ గోపీకీ మంచి స్నేహం కుదిరింది. రోజూ ఇద్దరూ బోలెడన్ని కబుర్లు చెప్పుకునేవారు.
ఒకరోజు చాటునుంచి ఇది గమనించిన అవతారం చిలుకని పట్టి పంజరంలో బంధించాడు.
అది చూసి "పాపం చిలుకని వదిలేయి నాన్నా" బ్రతిమిలాడాడు గోపీ.
"వద్దు ఎగిరిపోతుంది. పంజరంలో ఉండగానే కబుర్లు చెప్పుకో. నా దగ్గర మాట్లాడే చిలుక ఉందని అందరికీ గొప్పగా చెప్పుకుంటాను" కసిరాడు.
గోపీ ఎంతగా ఏడ్చి బ్రతిమిలాడినా పట్టించుకోలేదు అవతారం.
అయితే చిత్రంగా పంజరంలో బంధించిన మరుక్షణంనుండీ మాట్లాడడం మానేసింది చిలుక.
కిలకని మాట్లాడిద్దామని చాలా ప్రయత్నించి ఓడిపోయాడు గోపీ. దాంతో ఏడ్చి ఏడ్చి బెంగపెట్టుకుని తిండి మానేసాడు.
జ్వరం వచ్చి చిక్కిపోసాగాడు గోపీ.
ఎన్ని మందులు ఇప్పించినా ప్రయోజనం లేకపోయింది.
"మా గోపీకి ఏమైంది. ఎందుకిలా అయిపోతున్నాడు? ఎంత డబ్బు ఖర్చైనా ఫరవాలేదు గోపీని బాగు చేయండి" వైద్యుణ్ణి వేడుకున్నాడు అవతారం.
"శరీర ఆరోగ్యం బాగానే ఉంది కానీ మనసులో దేనిగురించో బాధ పడుతున్నట్లున్నాడు మీ అబ్బాయి. అదేంటో తెలుస్తే ఏమైనా చెయ్యొచ్చు"
ఇంతలో 'నాన్నా చిలుకని పంజరంలోంచి వదిలిపెట్టేయ్....చిలకా చిలకా మాట్లాడవా' నిద్రలో పలవరిస్తూ ఏడవసాగాడు గోపీ.
"చిలుకేమిటీ, పంజరమేమిటీ.....ఏమంటున్నాడు గోపీ?" అనుమానంగా అవతారం కేసి చూసారు డాక్టర్.
అప్పుడు మాట్లాడే చిలుక విషయం, గోపీకి చిలుకకీ స్నేహం, తాను చిలుకని పంజరంలో పెట్టడం ...అన్నీ విపులంగా చెప్పుకొచ్చాడు అవతారం.
"ఓ అదా సంగతీ..అయితే అదే గోపీ బాధకి కారణం అయుండొచ్చు. వెంటనే మీ అబ్బాయి చెప్పినట్లు చేయండి. మనసులో బాధ తగ్గితే కోలుకోగలడు" అని డాక్టర్ వెళ్ళిపోయారు.
వదిలెస్తే చిలుక ఎగిరిపోతుందని భయపడుతూ అయిష్టంగానే పంజరం తెరిచి చిలుకను వదిలాడు అవతారం.
అయితే ఎగిరి వెళ్ళిపోకుండా వెంటనే గోపీ ప్రక్కన వాలి "గోపీ గోపీ కళ్ళు తెరువు. చూడు నేనే నీ నేస్తాన్ని. ఇక్కడే నీప్రక్కనే ఉన్నాను" అంది చిలుక.
"అదేంటీ ఇన్నాళ్ళూ మాట్లాడలేదు ఇప్పుడు మళ్ళీ ఎలా మాట్లాడుతున్నావు?" అన్నాడు అవతారం ఆశ్చర్యపోతూ.
"ఓ పిచ్చి అవతారం నీకింకా అర్థం కాలేదా? నేను స్వేచ్ఛా జీవిని. ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ ఎగురుతాను. నన్ను బంధించి నా అనందాన్ని పాడు చేసావు. అలాగే నువ్వు అనవసరమైన అహంభావాలకి పోయి గోపీని కూడా బయటకు వెళ్ళకుండా కట్టడి చేసావు. బడిలోనూ విడిగా కూర్చోబెడుతున్నావు. గోపీది పంజరపు బ్రతుకు చేసేసావు. పంజరంలో ఉంటే ఎంత బాధగా ఉంటుందో నాకు తెలుసు. పక్షులనైనా జంతువులనైనా పిల్లలనైనా వారు సంతోషంగా ఉండే వాతావరణంలో మసలనివ్వాలి. అప్పుడే ఆనందంగా ఉంటారు. చక్కగా ఆరోగ్యంగా ఎదుగుతారు. లేకుంటే ఇదిగో గోపీలాగా ఇలా మానసికంగా కృంగిపోతారు. ఈ విషయం నీకు తెలియజెప్పాలనే నీ చేతికి చిక్కాను.కావాలనే మాట్లాడడం మానేసాను. ఇకనైనా బుద్ధి తెచ్చుకుని గోపీని జాగ్రత్తగా చూసుకో" హెచ్చరించింది.
చిలుక పిలుపుకి కళ్ళు తెరిచిన కొడుకుని చూసి ఎంతో ఆనందించాడు అవతారం.
గోపీని అక్కున చేర్చుకుని ముద్దు పెట్టుకుని "చిలకా నా కళ్ళ తెరిపించావు. చాలా పొరపాటు చేసాను ఇన్నాళ్ళూ. నువ్వూ గోపీ నన్ను క్షమించండి" అన్నాడు.
"నన్ను వదిలి వెళ్ళిపోతావా?" దిగులుగా అన్నాడు గోపీ చిలుకను చేతులలోకి తీసుకుని.
"వెళ్ళను. మనం ఎప్పటికీ స్నేహితులమే" గోపీ చేతిని ముద్దు పెట్టుకుంది చిలుక.
కొడుకు ముఖంలో నవ్వు చూసి మనసు తేలికైన అవతారం పంజరం తీసుకెళ్ళి బయట పారేసాడు.

## గోవా, ఉత్తరాఖండ్‌లలో ప్రశాంతంగా ఎన్నికల పోలింగ్

### యూపీలో రెండోదశలో 55స్థానాలకు ఎన్నికలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి14: మూడు రాష్ట్రాల్లో అసెంబ్లీ స్థానాలకు ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా మొదలయ్యింది. ఉత్తరాఖండ్, గోవాలో ఒకే దశలో ఎన్నికలు ముగియనుండగా, ఉత్తర ప్రదేశ్‌లో రెండో దశ ఎన్నికల పోలింగ్ జరుగుతున్నాయి. గోవా అసెంబ్లీలో 40 స్థానాలు ఉన్నాయి. ఎన్నికల్లో 301 మంది అభ్యర్థులు పోటీచేస్తున్నారు. మొత్తం 11,56,464 మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. ఇక్కడ సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. ఉ త్తరప్రదేశ్‌లో రెండో విడుతలో 9 జిల్లాల్లోని 55 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరగుతున్నది. ఎన్నికల్లో 586 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు. ఎన్నికలు జరిగే స్థానాల్లో ముస్లిం జనాభానే అధికంగా ఉన్నది. దీంతో వారి నిర్ణయంపైనే ఫలితాలు ఆధారపడి ఉంటారు. 2017లో జరిగిన ఎన్నికల్లో బీజేపీ ఇక్కడ 38 స్థానాలు గెలుచుకుంది. సమాజ్‌వాదీ పార్టీ 15, కాంగ్రెస్ రెండు స్థానాల చొప్పున గెలుపొందాయి. ఇక్కడ సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. ఇక ఉ త్తరాఖండ్‌లో 13 జిల్లాల్లోని 70 స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. 632 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. వీరిలో 152 మంది స్వతంత్రులు ఉన్నారు. రాష్ట్రంలోని 82,38,187 మంది ఓటర్లు వీరి అభ్యర్థుల భవితవ్యాన్ని తేల్చనున్నారు.



# అపార అనుభవశాలి అపర మేధావి సంజీవయ్య

### ఫిబ్రవరి 14... దామోదరం సంజీవయ్య జయంతి

దామోదరం సంజీవయ్య ఆంధ్రప్రదేశ్ రెండవ ముఖ్యమంత్రి, అలాగే తొలి దళిత ముఖ్యమంత్రి. సంయుక్త మద్రాసు రాష్ట్రంలో, ఆంధ్రరాష్ట్రంలో, కేంద్ర ప్రభుత్వంలో అనేకసార్లు ఆయన మంత్రి పదవులు నిర్వహించగా, రెండుసార్లు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా పనిచేసిన ప్రత్యేకత ఆయనది. అలాగే కాంగ్రెస్ పార్టీ తొలి దళిత అధ్యక్షులు కూడా. 38 ఏళ్ల చిన్న వయసులోనే ముఖ్యమంత్రి అయిన ఘనత ఆయనకే దక్కింది. వివిధ శాఖల్లో మంత్రిగా పని చేసిన గొప్ప రాజకీయవేత్త, అపార అనుభవశీలి, స్నేహశీలి, సౌమ్యుడు, సాహితీవేత్త, ఆదర్శప్రాయుడు, చిరస్మరణీయుడు దామోదరం సంజీవయ్య.

దామోదరం సంజీవయ్య, పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వంలో తెలుగు భాష వాడుక అధికం చేయడం, భూసంస్కరణల అమలు ఇలా ఎన్నో నిర్మాణాత్మక కార్యక్రమాలు ఆయన హయాంలో చేపట్టారు. దామోదరం సంజీవయ్య (ఫిబ్రవరి 14,1921 – మే 8,1972) 1921 ఫిబ్రవరి 14న కర్నూలు జిల్లా, కల్లూరు మండలంలో, కర్నూలు నుండి ఐదు కిలోమీటర్ల దూరములో ఉన్న పెద్దపాడు లో చదువుకోవటానికి అవకాశాలు లేని ఒక దళిత నిరుపేద కుటుంబంలో మునెయ్య, సుంకులమ్మ దంపతులకు జన్మించారు. పేద కుటుంబంలో పుట్టినా పట్టుదలే పెట్టుబడిగా 'లా' డిగ్రీ సాధించిన అనన్యుడు.
పెద్దపాడులో 4వ తరగతి వరకు చదివి ఆ తరువాత కర్నూలులోని అమెరికన్ బాప్టిస్ట్ మిషన్ పాఠశాలలో చేరారు. 1935లో కర్నూలు మున్సిపాలిటీ ఉన్నత పాఠశాలలో చేరి 1938లో ఎస్.ఎస్.ఎల్.సీ జిల్లాలోనే ప్రథమునిగా ఉత్తీర్ణుడయ్యారు. తరువాత చిన్నయ్య ఆర్థిక సహాయముతో అనంతపురం దత్తమండల కళాశాలలో గణితము, ఖగోళ శాస్త్రములు అధ్యయనము చేశారు.

1942లో బీ.ఏ పూర్తి చేసిన తర్వాత జీవనోపాధి కొరకు అనేక చిన్నా చితక ఉ ద్యోగాలు చేశారు. అప్పుడు రెండవ ప్రపంచ యుద్ధము వలన ఉద్యోగాలు దొరకడము చాలా కష్టముగా ఉంది. సంజీవయ్య కర్నూలు పట్టణ రేషనింగ్ ఆఫీసులో గుమస్తాగా 48.80 రూపాయల జీతముతో ఉద్యోగములో చేరారు. 1944 లో కొంతకాలము మద్రాసు కేంద్ర ప్రజా పనుల శాఖ కార్యాలయములో సహాయకునిగా పనిచేశాడు. 1945 జనవరిలో కేంద్ర ప్రజా పనుల శాఖ తనిఖీ అధికారిగా బళ్లారిలో పని చేశారు. ఈ గజెటెడ్ హోదా కల ఉద్యోగము డిసెంబరు 1945 లో రద్దయ్యేదాకా 11 నెలల పాటూ పని చేశారు. ఆ తరువాత కొంత సమయము మద్రాసులోని పచ్చయప్ప పాఠశాలలో అధ్యాపకునిగా పని చేసారు.

సంజీవయ్య 1946లో అప్పటి బళ్లారి జిల్లా జడ్జి కే.ఆర్.కృష్ణయ్య చెట్టి ప్రోత్సాహముతో మద్రాసు లా కాలేజీలో 'ఎఫ్.ఎల్' లో చేరారు. అప్పట్లో కాలేజిలో స్కాలర్‌షిప్పు ఇచ్చే పద్ధతి ఉండేది కాదు. అందువలన సంజీవయ్య మద్రాసు జార్జ్‌టౌన్ లోని ప్రోగ్రెస్సివ్ యూనియన్ ఉన్నత పాఠశాలలో పార్ట్ టైం గణిత అధ్యాపకునిగా పనిచేశారు.
అక్కడ ఇచ్చే 90 రూపాయల జీతముతో హాస్టలు ఖర్చులు భరించేవాడు. లా చదువుతున్నపుడు సంజీవయ్యకు రోమన్ న్యాయానికి సంబంధించిన లాటిన్ పదాలు గుర్తు పెట్టుకోవడము కష్టమయ్యేది. లాలో ఆయనకు సహాధ్యాయి అయిన ప్రముఖ రచయిత రావిశాస్త్రి వాటిని తెలుగు పాటగా మలిచి పాడుకుంటే బాగా గుర్తుంటాయని సలహా ఇచ్చారు. లా చదివే రోజుల్లో సంజీవయ్య చంద్రగుప్త అనే నాటకములో పాత్ర ధరించాడు. శివాజీ అనే ఇంకొక నాటకాన్ని తామే రచించి రంగస్థలము మీద ప్రదర్శించారు. ఈయన గయోపాఖ్యానము గద్యముగా రచించారు. అయితే ఇందులో ఏ ఒక్కటి ప్రస్తుతము లభ్యము అవుటలేదు. పట్టా చేతపుచ్చుకొని సంజీవయ్య 1950 అక్టోబర్ లో మద్రాసు బార్ లో న్యాయవాదిగా నమోదు చేసుకొన్నాడు. ఆయన గణపతి వద్ద ఆ తరువాత జాస్తి సీతామహా లక్ష్మమ్మ వద్ద సహాయకునిగా పనిచేశారు.




సంజీవయ్యకు విద్యార్థిగా ఉన్న రోజుల్లో రాజకీయాలపై, స్వాతంత్ర్యోద్యమముపై ఏమాత్రము ఆసక్తి చూపలేదు. కానీ లా అప్రెంటిసు చేస్తున్న సమయములో వివిధ రాజకీయ నాయకుల పరిచయము, సాంగత్యము వలన రాజకీయాలలో ప్రవేశించాలనే ఆసక్తి కలిగినది. సంజీవయ్య మంచి వక్త. తెలుగులోనూ, ఇంగ్లీషులోనూ ధారాళంగా, మనోరంజకంగా మాట్లాడేవారు. 1950 జనవరి 26న రాజ్యాంగము అమలు లోకి రావడముతో, అప్పటి దాకా రాజ్యాంగ రచన నిర్వహించిన భారత రాజ్యాంగ సభ ప్రొవిజనల్ పార్లమెంట్ గా అవతరించింది.

అయితే ప్రొవిజనల్ పార్లమెంటులో, రాష్ట్రాల శాసనసభలలో రెండిట్లో సభ్యత్వము ఉన్న సభ్యులు ఏదో ఒక సభ్యత్వముని ఎన్నుకోవలసి వచ్చింది. షెడ్యూల్డ్ కులమునకు చెందిన ఎస్.నాగప్ప అలా తన శాసనసభ సభ్యత్వము అట్టిపెట్టుకొని ప్రొవిజనల్ పార్లమెంటుకు రాజీనామా చేయడముతో ఆ స్థానమును పూరించడానికి బెజవాడ గోపాలరెడ్డి, ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ తరపున సంజీవయ్యను ఎంపిక చేశాడు. ఎన్నికలు జరిగి తొలి విధానసభ ప్రమాణ స్వీకారము చేయడముతో 1952 మే 13 న ప్రొవిజనల్ పార్లమెంటు రద్దయినది. టంగుటూరి ప్రకాశం పంతులు మంత్రివర్గములో ఆరోగ్యశాఖా మంత్రిగా ఉ ండగానే సికింద్రాబాదులో పాఠశాల ఉ పాధ్యాయినిగా పనిచేస్తున్న కృష్ణవేణిని సంజీవయ్య 1954, మే 7 న పెద్దలు కుదిర్చిన పెళ్ళి చేసుకున్నాడు. వీరికి సంతానము లేదు. సుజాత అను ఒక బాలికను దత్తత తీసుకున్నారు.

ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సంజీవరెడ్డి తన ప్రత్యర్థి అయిన పిడతల రంగారెడ్డిని దెబ్బకొట్టాలని కర్నూలు జిల్లాలోని బస్సురూట్లను జాతీయాకరణ చేశారు. అప్పుడు సుప్రీంకోర్టు వ్యతిరేక వ్యాఖ్యలు చేసినందువల్ల సంజీవరెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయవలసి వచ్చింది. ఆ స్థానంలో తాత్కాలికంగా కేంద్ర మధ్యవర్తిగా దామోదరం సంజీవయ్యను 1960 జనవరిలో రాష్ట్రానికి తీసుకువచ్చారు. సంజీవయ్య శాసన సభలో అధిక సంఖ్యాకుల బలంతో వచ్చిన వ్యక్తి కాదు. సహజంగా కుల, ముఠా రాజకీయాల మధ్య సతమత మయ్యారు. బలీయమైన రెడ్డి వర్గం ఎ.సి.సుబ్బారెడ్డి నాయకత్వాన ఎదురు తిరిగి సొంత పక్షం పెట్టుకున్నారు. 1962లో ఎన్నికలు జరిగి తిరిగి కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చినపుడు సంజీవయ్య పోటీ చేద్దామను కున్నారు కానీ ఢిల్లీ నాయకత్వం అందుకు అంగీకరించ లేదు. ఎ.సి. సుబ్బారెడ్డి మరీ తలబిరుసు తనంతో కులం పేరు ఎత్తి సంజీవయ్యను ఎద్దేవ చేసారు. 1962లో ముఖ్యమంత్రిగా దిగిపోయిన సంజీవయ్య, గవర్నరుకు రాజీనామా సమర్పించిన మర్నాడే సికిందరా బాదులో తన భార్యను వెంట బెట్టుకుని అజంతా టాకీసులో సినిమాకని నడచి వెళ్ళారు. సంజీవయ్య వ్రాసిన లేబర్ ప్రాబ్లమ్స్ అండ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పుస్తకాన్ని ఆక్స్ ఫర్డ్ వారు ప్రచురించారు.

1950 – 1952 ప్రొవిజనల్ పార్లమెంటు సభ్యుడుగా, 1952 ఏప్రిల్ 20 – 1953 అక్టోబర్ 1 రాజాజీ మంత్రివర్గములో మద్రాసు రాష్ట్ర మున్సిపల్, సహకార శాఖా మంత్రిగా, 1953 అక్టోబర్ 1 – 1954 నవంబర్ 15 ప్రకాశం మంత్రివర్గములో ఆంధ్ర రాష్ట్ర ఆరోగ్య, హరిజనోద్ధరణ, పునరావాస శాఖా మంత్రిగా,1955 మార్చి 28 – 1956 నవంబర్ 1 బెజవాడ గోపాలరెడ్డి మంత్రి వర్గములో ఆంధ్ర రాష్ట్ర రవాణా, వాణిజ్య పన్నుల శాఖా మంత్రిగా, 1956 నవంబర్ 1 – 1960 జనవరి 10 నీలం సంజీవరెడ్డి మంత్రి వర్గములో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శ్రమ, స్థానిక స్వయం పరిపాలనా శాఖ మంత్రిగా, 1960 జనవరి 11 – 1962 మార్చి 29 ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా, 1962 జూన్ – 1964 జనవరి 6 అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు.1964 జనవరి 24 – 1964 జూన్ 9 నెహ్రూ ప్రభుత్వములో కేంద్ర శ్రమ, ఉద్యోగ శాఖామంత్రిగా, 1964 జూన్ 9 – 1966 జనవరి 23 లాల్ బహదూర్ శాస్త్రి ప్రభుత్వములో కేంద్ర శ్రమ, ఉద్యోగ శాఖమంత్రిగా, 1966 జనవరి 24 – 1967 మార్చి 12 ఇందిరా గాంధీ ప్రభుత్వములో కేంద్ర పరిశ్రమల శాఖామంత్రిగా 1970 ఫిబ్రవరి 18 %--% 1971మార్చి 18వరకు, ఇందిరా గాంధీ ప్రభుత్వములో కేంద్ర శ్రమ, పునరావాస శాఖ మంత్రిగా, 1971 మార్చి 18 నుండి 1972 మే 7 వరకు అఖిల భారత కాంగ్రేస్ కమిటీ అధ్యక్షుడుగా పని చేశారు.

1967లో ఎన్నికల ప్రచార సమయములో విజయవాడ నుండి హైదరాబాదుకు వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ఆ ప్రమాదం నుంచి పూర్తిగా ఎన్నటికి కోలుకో లేకపోయారు. 1972 మే 7 వ తేదీ రాత్రి 10:30 గంటల ప్రాంతములో ఢిల్లీలో గుండె పోటుతో మరణించారు. ఆయన స్మారకార్థం పాటిగడ్డ సమీపమున ఒక ఉద్యానవనమును పెంచి ఆయన పేరు మీదుగా సంజీవయ్య పార్కు అని పేరు పెట్టారు. 2008 లో విశాఖపట్నంలో స్థాపితమైన ఆంధ్ర ప్రదేశ్ నేషనల్ లా యూనివర్సిటీకి ఆయన జ్ఞాపకార్థం 2012 లో దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ అని పేరుమార్చారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

## సందడిలేని ప్రేమికుల రోజు

హైదరాబాద్,ఫిబ్రవరి14: ప్రేమికుల రోజున ప్రేమికులు లేక నగరంలోని పార్కులు బోసిపోయాయి. ఇందిరా పార్కు, సంజీవయ్య పార్కు, నెక్లెస్ రోడ్డు, హుసేన్ సాగర్‌లో వాలంటైన్స్ డే వేడుకలు కనిపించని పరిస్థితి. పార్కుల వద్ద పోలుసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రేమికుల రోజున విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ కార్యకర్తలు హడావుడి అంతా ఇంత కాదు. ప్రేమికులు కనిపిస్తే చాలు వారికి పెళ్లిళ్లు చేసేవారు. అయితే ఈ సారి మాత్రం విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ కార్యకర్తలు గతానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారు. ప్రేమికులకు పెళ్లిళ్లు చేయబోమని భజరంగ్ దళ్ స్పష్టం చేసింది. ప్రేమికులు కనిపిస్తే పుల్వామా దాడిలో వీరమరణం పొందిన సైనికులకు ప్రేమికుల చేత నివాళులు అర్పింపచేస్తామని భజరంగ్ దళ్ పేర్కొంది.ం

## అన్నా చెల్లెళ్లతోనే కాంగ్రెస్ సర్వనాశనం

### మరెవ్వరూ అక్కర్లేదన్న యోగి

లక్నో,ఫిబ్రవరి14: కాంగ్రెస్ పార్టీని నాశనం చేయడానికి ఆ ఇద్దరు అన్నాచె÷-లలెళ్లు చాలంటూ యుపి ముఖ్యమంత్రి యోగి విమర్శించారు. కాంగ్రెస్ నేతలైన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల కారణంగానే కాంగ్రెస్ నాశనమవుతుందని, బయటివారు అక్కర్లేదని అన్నారు. 'బేకార్' కాంగ్రెస్‌కు ఓటు వేయవద్దంటూ ఉత్తరాఖండ్ ప్రజలకు సూచించారు. సోమవారం మీడియాకు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా హిజాబ్ వివాదంపై మాట్లాడుతూ.. పాఠశాలల్లో సరైన డ్రెస్ కోడ్ ఉండాలని అన్నారు. గజ్వా-ఏ-హింద్ కోసం వారు కంటున్న కలలు కయామత్ వరకు నెరవేరవని చెప్పారు. ఇది నవ భారతమని, ప్రపంచంలో గొప్ప ప్రజాదరణగల నేత ప్రధాని మోడీ ఉన్న భారతదేశమని మోడీని ప్రశంసించారు. నవ భారతం రాజ్యాంగం ప్రకారం పని చేస్తోందని, షరియా ప్రకారం కాదని అన్నారు. అందరి నమ్మకం, అందరి కృషితో తమ ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. వ్యక్తిగత ఇష్టాలను, ప్రాథమిక హక్కులు, నమ్మకాలను దేశంపైనా, వ్యవస్థలపైనా రుద్దలేమని చెప్పారు. కాషాయం ధరించాలని యుపి ప్రజలను, కార్యకర్తలను అడిగలేదని.. తమకు నచ్చినదాన్ని ప్రజలు ధరిస్తారన్నారు. అయితే పాఠశాలల్లో మాత్రం డ్రెస్ కోడ్ ఉండాలని అన్నారు. ప్రతి బాలిక, భారత దేశ బిడ్డ హక్కులు, స్వాతంత్యం÷-ర కోసమే మోడీ ప్రభుత్వమని చెప్పారు. బాలికలకు న్యాయం చేయడం, వారిని గౌరవించడం, వారిని సాధికారులుగా తీర్చిదిద్దడం కోసమే ప్రధాని మోడీ ట్రిపుల్ తలాక్‌ను రద్దు చేశారని అన్నారు.

### ఎబిజి షిప్‌యార్డ్ మోసాన్ని సకాలంలో గుర్తించిన బ్యాంకులు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి14: ఎబిజి షిప్‌యార్డ్ మోసాన్ని బ్యాంక్‌లు సాధారణ సమయం కంటే వేగంగానే గుర్తించాయని ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. 2014 నుంచే ఈ పక్రియ ప్రారంభించాయన్నారు. ఈ స్థాయి మోసాలను తేల్చుడానికి సాధారణంగా 52-54 నెలల సమయం పడుతుందన్నారు. ఫోరెన్సిక్ ఆడిట్ పూర్తయ్యిందన్నారు. గుజరాత్ కేంద్రంగా పని చేస్తున్న ఈ షిప్పింగ్ కంపెనీ దేశంలోని 28 బ్యాంక్‌లకు రూ.22,842 కోట్ల ఎగనామం పెట్టింది. సిబిఐ ప్రతీ ఆధారాన్ని సమీకరించిందని మంత్రి తెలిపారు. ఇదే సమయంలో ఎన్‌సిఎల్‌టి పక్రియ కూడా నడుస్తుందన్నారు. 2013 నవంబర్‌లోనే బ్యాంక్‌లు ఈ ఖాతాను ఎన్‌పిఎగా గుర్తించాయన్నారు. సోమవారం న్యూఢిల్లీలో జరిగిన ఆర్‌బిఐ బోర్డు మీటింగ్ తర్వాత గవర్నర్ శక్తికాంత దాస్‌తో కలిసి సీతారామన్ మీడియాతో మాట్లాడారు. ఎబిజి షిప్‌యార్డ్ మోసం 2014 ముందు నాటిదేనన్నారు. క్రిప÷-టో కరెన్సీపై విధివిధానాలు ఎలా ఉ ండాలో రిజర్వ్ బ్యాంక్‌తో కలిసి పని చేస్తామని మంత్రి తెలిపారు. వర్చ్యువల్ కరెన్సీల అంశంలో ఆర్‌బిఐ బోర్డు ఆలోచనలను గౌరవిస్తామన్నారు. ఎల్‌ఐసిలో 5 శాతం వాటాను విక్రయించనున్నామన్నారు. భారత మార్కెట్‌లోనే ఇది అతిపెద్ద ఐపిఒగా నిలువనుందన్నారు. ఆదివారం ఇష్యూకు సంబంధించిన ప్రతిపాదన దస్త్రాలను సెబీకి ఎల్‌ఐసి అందించిన విషయం తెలిసిందే.

## సర్జికల్ స్ట్రైక్స్‌పై వ్యాఖ్యలు

# బాధ్యతారాహిత్యం

మొదటిపేజీ తరువాయి..

వ్యాఖ్యలపై మండిపడ్డారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. భారత సాయుధ బలగాలపై తెలంగాణ సీఎం కేసీఆర్ చేసిన బాధ్యతారహిత ప్రకటనను తీవ్రంగా ఖండించారు కిషన్ రెడ్డి. ప్రధాని నరేంద్రమోడీని లేదా ప్రభుత్వాన్ని ప్రశ్నించడం



ప్రజాస్వామ్య హక్కు. కానీ మన దేశభక్తి సాయుధ దళాలను అవమానించడం దురదృష్టకరమన్నారు. భారత సాయుధ బలగాలపై తెలంగాణ సీఎం చేసిన బాధ్యతారహిత ప్రకటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పుల్వామా ఉగ్రదాడి జరిగి వార్షికోత్సవం సందర్భంగా సీఎం ఇలాంటి వ్యాఖ్యలు చేయడం అనాలోచితం, బాధ్యతారాహిత్యం, నిర్లక్ష్యం, అజ్ఞానమని ధ్వజమెత్తారు కిషన్‌రెడ్డి. ప్రెస్‌మీట్ పెట్టిన కేసీఆర్ కేంద్ర ప్రభుత్వం పాకిస్తాన్‌పై నిర్వహించినట్లుగా చెబుతోన్న సర్జికల్ స్ట్రైక్స్‌పై అనుమానాలను లేవనెత్తారు. దేశ సరిహద్దులకు అవతల, పాకిస్తాన్ భూ భాగంపై బాలాకోట వద్ద గల జైషె మహ్మద్ ఉగ్రవాద శిబిరాలపై భారత వైమానిక దళం నిర్వహించిన దాడులు కాకుండా సర్జికల్ స్ట్రైక్స్ గురించి కేసీఆర్ ప్రశ్నించారు. దీనికి గల సాక్ష్యాధారాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. పుల్వామా ఉగ్రదాడి జరిగి వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఇలా మాట్లాడడం, ముఖ్యమంత్రికి ఉన్న ఆవేదనను, బాధ్యతారాహిత్యాన్ని, అజ్ఞానాన్ని తెలియజేస్తోంది. సర్జికల్ స్ట్రైక్స్‌కు రుజువు అడగడం ద్వారా, కేసీఆర్ ఇప్పుడు మన సాయుధ బలగాలపై దుష్ప్రచారం చేయడానికి తుక్డే తుక్డే గ్యాంగ్‌లో చేరారని విమర్శించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రధాని నరేంద్రమోడీని, ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రజాస్వామ్య హక్కు ఉందన్న కిషన్ రెడ్డి.. మన దేశభక్తి సాయుధ దళాలను అవమానించడం కేవలం బాధ్యతారాహిత్యమన్నారు. దేశ రక్షణకు అభినందన్ వర్ధమాన్ పరాక్రమం చాలదా? బాలాకోట్ రుజువు తర్వాత 6 నెలలకు పైగా తమ సొంత గగనతలంలో ఫ్లై జోన్‌ను నిషేధించిన పాకిస్థాన్ సొంత చర్యలు సరిపోదా? అని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. ఇవి సరిపోకపోతే కేసీఆర్ నేరుగా పాక్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ దగ్గరే రుజువు కోరవచ్చన్నారు. భారత సాయుధ బలగాలు అనేక రకాలుగా సరిహద్దుల వెంబడి మన శత్రువులపై ధైర్యంగా పోరాడుతున్నాయన్నారు. గత సంవత్సరం కల్నల్ సంతోష్ బాబు అనే తెలుగు బిడ్డ మనల్ని రక్షించడానికి తన ప్రాణాలను వదులుకున్నాడన్నారు. మన గొప్ప దేశాన్ని కాపాడుకోవడంలో వీరమరణం పొందిన వారిని అవమానించవద్దని సీఎం కేసీఆర్‌ను కిషన్‌రెడ్డి కోరారు. జవాన్ల త్యాగాలను కించపరిచేలా మాట్లాడటం దేశద్రోహమేనని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ చెప్పారు. సర్జికల్ స్ట్రయిక్స్ జరగలేదని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడటం సరికాదన్నారు. సైన్యాన్ని, ప్రధాని మాటలను కేసీఆర్ నమ్మడం లేదని, మరి మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది మసూద్ అజహర్ చెబితే నమ్ముతారా అని బండి ప్రశ్నించారు. సైన్యాన్ని అనుమానిస్తోన్న కేసీఆర్ ఏ దేశానికి మద్దతు పలుకుతున్నారో చెప్పాలని బండి డిమాండ్ చేశారు. సైనికుల ఆత్మస్థైర్యం దెబ్బతినేలా మాట్లాడిన కేసీఆర్ వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. కేసీఆర్ ఈ మధ్య టెన్ జన్‌పథ్ స్క్రిప్ట్ ఫాలో అవుతున్నారని రాబోయే రోజుల్లో ప్రగతి భవన్ నుంచి గాంధీభవన్‌కు మారబోతున్నారని బండి ఎద్దేవా చేశారు. మోదీ వచ్చాకే రాష్ట్రాలకు ఇచ్చే నిధుల్ని 32 నుంచి 42 శాతం పెంచిన విషయాన్ని బండి గుర్తు చేశారు. కేంద్రం పేరు చెప్పి మీటర్లు పెట్టేందుకు కేసీఆర్ యత్నిస్తున్నా రని బండి ఆరోపించారు. విద్యుత్ మీటర్ల సమస్య దేశవ్యాప్తంగా ఎందుకు రావడం లేదని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ రైతులను రెచ్చగొట్టేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్‌కు చైనా మీద ప్రేమ పెరిగిందన్నారు. సైనికులు వీరోచితంగా పోరాడుతుంటే..కేసీఆర్ సోయిలేకుండా మాట్లాడుతుం దన్నారు. సైనికులను కించపరిచే విధంగా మాట్లాడుతున్నాడన్నారు. సర్జికల్ స్ట్రయిక్ జరిగింది వాస్తవమన్నారు. సర్జికల్ స్ట్రయిక్ చేస్తే రాహుల్ గాంధీ, కేసీఆర్ తప్ప అందరు సంబురాలు చేసుకున్నారన్నారు. కేసీఆర్ ఏదేశానికి వత్తాసు పలుకుతున్నారన్నారు. కేసీఆర్ ఏం మాట్లాడుతున్నాడో అర్థం కావడం లేదన్నారు. కేసీఆర్ ప్రెస్ మీట్ అంటే కామెడీ అయిపోయిందన్నారు. సైనికులను కించపరిచిన కేసీఆర్ దేశంలో ఉండాల్సిన అవసరం లేదన్నారు. కేసీఆర్ లాంటి మూర్ఖుడిని క్షమించాల్సిన అవసరం లేదన్నారు. కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను దేశం మొత్తం ఖండిస్తుందన్నారు. రాఫెల్ డీల్ పై సుప్రీం కోర్టే క్లీన్ చీట్ ఇచ్చిందన్నారు. కేసీఆర్ దేశ ప్రధాని మీద, త్రివిధ దళాధిపతుల మీద, సుప్రీం కోర్టుల మీద కూడా నమ్మకం లేదన్నారు. సుప్రీం కోర్టు తీర్పునే తప్పుబడతున్నారన్నారు.కేసీఆర్ ప్రెస్ మీట్ ఎందుకు పెట్టిండో అర్థం కాలేదన్నారు. సంచలనాల కోసమే కేసీఆర్ మాట్లాడుతున్నాడన్నారు.

నంబర్ వన్ అవినీతిపరుడు కేసీఆరేనని బండి సంజయ్ అన్నారు. అవినీతి లేని పాలన దేశంలో మోడీదేనన్నారు. కరోనా సమయంలో ఆత్మనిర్భర భారత్ కింద రూ. 20 లక్షల కోట్ల ప్యాకేజీని మోడీ ప్రకటించడం కేసీఆర్ కు నచ్చ లేదన్నారు. లబ్దిదారులకు నేరుగా పైసలు ఇస్తుంటే కేసీఆర్ ఓర్వలేక పోతుందన్నారు.

ఒక్క రూపాయి కమీషన్ కూడా అందడం లేదనే డిప్రెషన్ లో ఉన్నాడన్నారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టొద్దని కేంద్రం జనవరి 3, 2022 న అన్ని రాష్ట్రాలకు కేంద్రం గైడ్ లైన్స్ పంపించిందన్నారు. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించాలన్నారు. కేసీఆర్ కేంద్రాన్ని బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కేసీఆర్ ఏప్రిల్ లో కరెంట్ బిల్లులు పెంచబోతున్నారన్నాని బండి సంజయ్ అన్నారు. కేంద్రం పేరు చెప్పి కేసీఆర్ మీటర్లు పెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. తెలంగాణలో విద్యుత్ బిల్లులు పెంచినా..మోటార్ల దగ్గర మీటర్లు పెట్టినా..కేసీఆర్ కు మీటర్ పెట్టడం గ్యారంటీ అని హెచ్చరించారు. డిస్కలంకు కేసీఆర్ ఒక్క రూపాయి ఇవ్వడం లేదన్నారు. కేసీఆర్ రూ. 48 వేల కోట్ల విద్యుత్ బకాయిలు చెల్లించడం లేదన్నారు. ఫ్రీ కరెంట్ కేసీఆర్ ఇవ్వడం లేదని.. రైతుల పేరిట దోచుకుంటున్నాడన్నారు. కల్వకుంట్ల రాజ్యాంగం కావాలా? అంబేద్కర్ రాజ్యాంగం కావాలా ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. కమ్యునిస్టులను కలిశాక సీఎం కేసీఆర్‌కు చైనా మీద ప్రేమ పెరిగిందన్నారు.

## కెసిఆర్ జగిత్యాల జిల్లా పర్యటన

మొదటిపేజీ తరువాయి..

తదుపరి విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ, ఈ సభకు చుట్టుప్రక్కల గల 5 శాసన సభా నియోజక వర్గాల నుండి దాదాపు లక్షా యభై వేల మండి ప్రజలు హాజరుకానున్నారని చెప్పారు. కెసిఆర్ జన్మదినం సందర్భంగా మూడు రోజుల పాటు జరిపే కార్యక్రమాల గురించి వివరించారు. జిల్లా టిఆర్ ఎస్ పార్టీ కార్యాలయం, కలెక్టరేట్ పూర్తయ్యాయని, మెడికల్ కళాశాల నిర్మాణ పనులు దాదాపు పూర్తి కావచ్చాయని ఆయన తెలిపారు.

అబద్దాల ఎంపీ అరవింద్ ను గెలిపించుకుని ప్రజలు బాధలు కొని తెచ్చుకున్నారని, బాండ్ పేపర్ రాసిచ్చి ప్రజలను మోసం ఆయన చేశారని జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు విమర్శించారు. ఇందులో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, జడ్పి చైర్ పర్సన్ దావ వసంత, మునిసిపల్ చైర్ పర్సన్ శ్రావణి పార్టీయే పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్, డా. బోగ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉత్పత్తి ఆపండి

### రిజర్వాయర్ నుంచి నీటిని తీసుకోవద్దు

### రెండు తెలుగు రాష్ట్రాలను ఆదేశించిన కేఆర్ఎంబి



న్యూఢిల్లీ,ఫిబ్రవరి14: రెండు తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలు కొనసాగుతూనే వున్నాయి. శ్రీశైలంలో విద్యుత్ ఉత్పత్తి నిలిపివేయాలని ఆదేశించింది కేఆర్ఎంబీ. రిజర్వాయర్ నుంచి నీటిని తీసుకోవద్దని రెండు రాష్ట్రాల సీఎస్‌లకు లేఖ రాసింది. ఇప్పటికే రాసిన లేఖలపై ఎలాంటి రెస్పాన్స్ లేకపోవడంతో రెండు రాష్ట్రాలపై ఆగ్రహం వ్యక్తం చేసింది బోర్డు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని శ్రీశైలంలో విద్యుత్ ఉత్పత్తి నిలిపివేయాలని రెండు తెలుగు రాష్ట్రాలకు ఆదేశించింది కేఆర్ఎంబి. ఈ సంవత్సరం మే నెల వరకు తెలంగాణకు మూడు టీఎంసీలు, ఆంధ్రప్రదేశ్‌కు ఆరు టీఎంసీలు తాగునీటికి కోసం అవసరం ఉంటుందని తెలిపింది. ప్రస్తుతం శ్రీశైలం రిజర్వాయర్‌లో 34.24టీఎంసీలు మేర మాత్రమే నీరు ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. నిండుకుండలా ఉండాల్సిన శ్రీశైలం జలాశయం పూర్తిగా నిండుకుంటోంది. 215 టీఎంసీల సామర్థ్యానికి.. 35 టీఎంసీల డెడ్‌స్టోరేజీ స్థాయికి నీటి నిల్వలు అడుగంటిపోయాయి. రెండు రాష్ట్రాలు పోటాపోటీగా విద్యుత్ ఉ త్పత్తిచేయడంతో ఈ దుస్థితి వచ్చిందటున్నారు ఇరిగేషన్ నిపుణులు. ఇరు రాష్ట్రాల్లో ఉత్పత్తి అవుతున్న జలవిద్యుత్తులో శ్రీశైలం వాటానే చెరో 40శాతంగా ఉండటంతో పరిస్థితులు దారుణంగా మారుతున్నాయ్. అయితే పరిస్థితులను ముందే ఊహించి, ఐదు నెలల క్రితమే ఇరు రాష్ట్రాలను హెచ్చరిస్తూ బోర్డు లేఖలు రాసింది. తాగు, సాగు నీటి అవసరాల కంటే ఎక్కువగా నీరు ఉంటేనే జలవిద్యుత్తు ఉత్పత్తి జరగాలి. కానీ విద్యుదుత్పత్తి కోసమే నీటిని వినియోగించి.. సముద్రంలోకి వృథాగా వదిలేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. రానున్న రోజుల్లో సాగు, తాగునీటికి ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉందని ఇరు రాష్ట్రాల అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది ఇదే సమయానికి 129.78 టీఎంసీల నీరు ఉంది. కాని ఇప్పుడు నీటి నిల్వలు ఏకంగా 35.51 టీఎంసీలకు పడిపోయింది. కేఆర్ఎంబీ లేఖ రాసిన తర్వాత ఇరు రాష్ట్రాలు జలవిద్యుదుత్పత్తి కోసం 59 టీఎంసీలను వినియోగించినట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ ఏడాది వెయ్యికిపైగా టీఎంసీల మేర ఇన్‌ఫ్లో వచ్చినా.. ప్రస్తుత నిల్వలు డెడ్ స్టోరేజీ స్థాయిలో ఉన్నాయి. ఇప్పటికైనా రెండు రాష్ట్రాలు మేల్కోకపోతే సమ్మర్‌లో తాగునీటి సమస్యలు తప్పవనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## మేడారం జాతరకు రంగం సిద్ధం

### ఈనెల 16 నుంచి 19వరకు జాతర

### 18న మేడారం రానున్న సీఎం కేసీఆర్

### అన్ని ఏర్పాట్లు చేశామన్న మంత్రులు

ములుగు,ఫిబ్రవరి14: మేడారం జాతరకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. మేడారం సమ్మక్క, సారలమ్మ మహా జాతరకు సర్వం సిద్ధమైంది. ఈ నెల 16 నుంచి 19 వరకు మూడు రోజులపాటు జాతర జరగనుంది. జాతర కోసం తెలంగాణ ప్రభుత్వం రూ. 75 కోట్లతో చేపట్టిన పనులు పూర్తయ్యాయి. మహా జాతరకు కోట్ల సంఖ్యలో భక్తులు వస్తారని అంచనా వేస్తున్నారు. మేడారం జాతరకు భారీ సంఖ్యలో భక్తులు రానుండడంతో ట్రాఫిక్ సమస్యపై అధికారులు దృష్టి పెట్టారు. జాతరలో వాహనాల కోసం 33 పార్కింగ్ స్థలాలు, 37 ట్రాఫిక్ హోల్డింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్‌తో పాటు ఇతరాత్ర సమాచారం తెలిపేందుకు జాతర మార్గంలోని రహదారులపై 20 డిజిటల్ డిస్‌ప్లే బోర్డులు పెట్టారు.అయితే జాతరకు ముందుగానే భక్తులు భారీగా తరలివచ్చి గద్దెలను దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఈనెల 18న మేడారం జాతరకు రానున్నారు. ఈ విషయాన్ని మంత్రులు ఎర్రబెల్లి దయాకర్, సత్యవతి రాథోడ్ మీడియాకు తెలియజేశారు. మేడారం జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మంత్రులు తెలిపారు. జాతరకు అన్ని వర్గాల ప్రజలకు సహరించాలని కోరారు. రాజకీయాలతో సంబంధం లేకుండా జాతరకు విజయవంతం చేయాలన్నారు. మేడారం వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా 34 పార్కింగ్ ప్లేస్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు. ఎక్కడా ఏ సమస్య రాకుండా చూసేందుకు జాతరలో మొత్తం 40 వేల మంది సిబ్బంది విధుల్లో ఉంటారని మంత్రులు చెప్పారు. తెలంగాణ ఆర్టీసీ ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ... మేడారం జాతరలో ఆర్టీసీ పాత్ర చాలా కీలకమని అన్నారు. గతంలో 3,300 బస్సులను జాతరకు నడపగా.. ఈసారి మరో 500 పెంచామని, మొత్తం 3800 బస్సులు నడపనున్నామని చెప్పారు. ఆర్టీసీలో ప్రయాణించే భక్తులు మాత్రమే సమ్మక్క సారలమ్మ తల్లుల గద్దెలకు సమీపంలో దిగుతారని చెప్పారు. భక్తులు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని బాజిరెడ్డి గోవర్ధన్ కోరారు. మీ సేవ ద్వారా సమ్మక్క సారలమ్మ జాతర ప్రసాదం అందించనున్నారు. భక్తుల సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమ్మక్క సారలమ్మ జాతర ప్రసాదాన్ని మీ సేవ ద్వారా అందించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులు తమ సమీపంలోని మీ సేవా కేంద్రంలో 225 రూపాయలు చెల్లిస్తే, కొరియర్ ద్వారా నేరుగా ఇంటికే సమ్మక్క సారలమ్మ జాతర ప్రసాదం అందుతుంది. ప్రసాదం ధర 190 రూపాయలు కాగా, సేవా రుసుము కింద 35 రూపాయలను ప్రభుత్వం వసూలు చేస్తోంది.

## యాదాద్రి పాతగుట్టలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

### హనుమంత వాహన సేవలో రాముడిగా స్వామి దర్శనం

యాదాద్రి,ఫిబ్రవరి14: యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి అనుబంధ అలయమైన పాతగుట్ట నారసింహ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. సోమవారం ఉదయం స్వామి వారు హనుమంత వాహన సేవలో శ్రీరాముడిగా భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారి సేవను పాతగుట్ట ఆలయ తిరువీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎన్ గీత, ప్రధానార్చకులు మోహనాచార్యులు, ఆలయ అధికారులు భాస్కర్, రఘు పాల్గొన్నారు.

## అసోం సీఎం బిశ్వశర్మను బర్తరఫ్ చేయండి


### ఆయన మాతృమూర్తులను అవమానపరిచాడు

### సిగ్గులేకుండా ప్రధాని మోడీ వెనకేసుకు వస్తున్నాడు

### జూబ్లీహిల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన రేవంత్




హైదరాబాద్,ఫిబ్రవరి14: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలుచేసిన అసోం సీఎం హిమంత బిశ్వ శర్మను తక్షణమే బర్తరఫ్ చేయాలని టీపీసీసీ చీఫ్ రవేంత్ రెడ్డి అన్నారు. శర్మ మహిళలను అవమానించారని మండిపడ్డారు. సోమవారం అసోం సీఎంపై జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో కాంగ్రెస్ నేతలు రేవంత్ తదితరులు ఫిర్యాదు చేశారు. అనంతరం రేవంత్ మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల అధికారులు ఆయన మీద క్రిమినల్ కేసులు పెడతారని ఆశించామని... ప్రధాని నిస్సిగ్గుగా బిశ్వ శర్మ ను సమర్ధిస్తున్నారని మండిపడ్డారు. అసోం సీఎంపై చర్యలు తీసుకోవడంలో అసోమ పోలీస్, ఎన్నికల వ్యవస్థలు విఫలం అయ్యాయన్నారు. బిశ్వశర్మ వ్యాఖ్యలతో దేశంలోని మాతృమూర్తులకు అవమానం జరిగిందని తెలిపారు. అందుకే తాము ఇక్కడ కేసులు పెడుతున్నామని... వెంటనే అసోం సీఎంపై క్రిమినల్ కేసులు పెట్టి నోటీస్‌లు పంపాలని డిమాండ్ చేశారు. బిశ్వ శర్మను అరెస్ట్ చేసి తీసుకురావాలన్నారు. కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఓ స్పెషల్ టీంను ఏర్పాటు చేయాలని తెలిపారు. న్యాయనిపుణుల సలహా తీసుకుని అసోం సీఎంను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. చర్యలు తీసుకోకపోతే 16న పోలీస్ కమిషనర్, ఎస్పీ కార్యాలయాల ముందు నిరసన తెలుపుతామని రేవంత్ రెడ్డి తెలిపారు. అసోం సీఎంపై క్రిమినల్ కేసులు పెట్టాల్సిందే అని రేవంత్ రెడ్డి అన్నారు.మహిళలను అవమానించేలా మాట్లాడిన హిమంతపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. 48గంటల పాటు చూస్తామని.. అప్పటి వరకు కేసులు పెట్టకపోతే పోలీస్ స్టేషన్లను ముట్టడిస్తామన్నారు. ఈ నెల 16వ తేదీ 12 గంటలలోపు అసోం సీఎంను అరెస్ట్ చేయాలన్న రేవంత్ రెడ్డి.. సీఎం ఒత్తిడి చేయకుంటే పోలీసులు నమోదు చేస్తారన్నారు. ఫిబ్రవరి 11 న అస్సాం సీఎం హేమంత బిశ్వా శర్మ.. మహిళా లోకాన్ని కించపరిచేలా మాట్లాడారన్నారు. ఎన్నికల ప్రచారంలో అసభ్యకరంగా కామెంట్స్ చేశాడని.. రాజ్యాంగంపై ప్రమాణం చేసి సీఎం పదవిలో ఉన్న హేమంత బిశ్వశర్మ అలా మాట్లాడ్డం సిగ్గు చేటు అన్నారు. ఆ రాష్ట్ర డీజీపీ.. కేంద్ర ఎన్నికల సంఘానికి రిపోర్ట్ రాసి పంపిస్తారని అనుకున్నాం కానీ అలా జరగలేదన్నారు. వెంటనే హేమంత బిశ్వా పై క్రిమినల్ కేసు నమోదు చేసి, సీఎం పదవి నుండి బర్తరఫ్ చేయాలన్నారు. హేమంత కామెంట్స్‌ను కేంద్రం సీరియస్‌గా తీసుకొని దేశ సంస్కృతిని కాపాడుతుందని అనుకున్నామని..అలా చేయకపోవడంతో మేము ఇవ్వాళ తెలంగాణలోని అన్ని పీఎస్‌లలో ఫిర్యాదు చేస్తున్నామన్నారు. ఇది ఒక సోనియాకు జరిగిన అవమానమే కాదు.. దేశంలోని మాతృమూర్తులకు జరిగిన అవమాన అన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియాకే ఎంత ఘోర అవమానామా అన్నారు. సోనియా పార్టీలో ఉన్న మేము ఊరుకోలేక పిర్యాదు చేశామని చెప్పారు. కేసీఆర్.. రెండు రోజులుగా గట్టిగా మాట్లాడుతున్నాడని..కేసీఆర్ పోలీసులపై ఒత్తిడి చేయకు.. వాళ్ళు కేసు నమోదు చేసి హేమంత బిశ్వాను అరెస్ట్ చేస్తారన్నారు. పోలీసులు అస్సాం సీఎంకు నోటీసులు ఇస్తారన్నారు. ఆయన నోటీసులు తీసుకోకుంటే.. తెలంగాణ పోలీస్ టీం.. వెళ్లి




ఆయన్ని అరెస్ట్ చేసి తీసుకురావాలన్నారు. అవసరమైతే మంత్రివర్గ సమావేశాన్ని ఏర్పాటు చేయాన్న రేవంత్..న్యాయ సలహా తీసుకొని ఇలాంటి కామెంట్స్ చేసే వారిపై ఎలాంటి చర్యలు, కేసులు పెట్టాలో ఆలోచన చేయండన్నారు. కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉ ండాలని..18న మహిళా నేతల ఆధ్వర్యంలో న్యాయపోరాటం, వీధిపోరాటం చేస్తామన్నారు. పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సోమవారం ఉదయం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. అసోం సీఎం హిమంత బిశ్వ శర్మపై క్రిమినల్ కేసు పెట్టాలని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రాహుల్ గాంధీ మీద చేసిన వ్యాఖ్యలపై రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్‌తో పాటు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, షబ్బీర్ అలీ, దాసోసు శ్రవణ్, సంపత్ కుమార్ తదితరులు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారు. అసోం సీఎంకు వ్యతిరేకంగా కాంగ్రెస్ నేతలు నినాదాలు చేశారు.



## వైకుంఠ రథం కొనుగోలుకై విరాళం

**కొడిమ్యాల ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండల కేంద్రంలోని పద్మశాలి కులస్తులు వైకుంఠ రథం కొనుగోలు కొరకు తమ వంతు సహాయంగా మంచాల సురేందర్ వారి అమ్మ నాన్న కీ.శే. మంచాల దేవరాజం- అనసూయ ల జ్ఞాపకార్థం వైకుంఠ రథం కొనుగోలుకై విరాళంగా 10016/- రూపాయలను సోమవారం మంచాల సురేందర్ ఇంటి దగ్గర సంగ సభ్యుల ఆధ్వర్యంలో అధ్యక్షులు చెన్న దేవేందర్ కు అందజేయడం జరిగింది. దాతలకు పద్మశాలి సేవా సంఘము అధ్యక్షులు చెన్న దేవేందర్, కుల భాందవుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కట్టెకొల రాజేంద్ర ప్రసాద్, సభ్యులు వడ్లకొండ హన్మండ్లు (డీలరు), రాచర్ల శ్రీనివాస్, మార్గం అశాలు, కొండ లక్ష్మణ్, చెన్న దేవయ్య, గుండేటి శ్రీనివాస్, మంచాల అనిల్, కొక్కుల నరేష్, మార్గం లచవ్వ సభ్యులు పాల్గొన్నారు.

## జాతరకు వచ్చే భక్తులకు అసౌకర్యాలు కలగకుండా చర్యలు : మేయర్ సునీల్ రావు

**కరీంనగర్ ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** కరీంనగర్ పట్టణం శివారు రేకుర్తి సమ్మక్క సారక్క జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా కోవిడ్



నిబంధనలకు అనుగుణంగా పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులకు నగర మేయర్ సునీల్ రావు సూచించారు. మేయర్ జాతర ఏర్పాట్లు పరిశీలించి ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయనీ, జాతరకు వచ్చే భక్తులకు నీటి వసతి, మరియు ఇతర ఏర్పాట్లలో ఎలాంటి లోటు పాట్లు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్య క్రమంలో కమీషనర్ సేవ ఇస్లావత్, అధికారులు, స్థానిక కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## సద్గురు శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి - పాల్గొన్న మంజుల రెడ్డి

**చిగురుమామిడి ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండల కేంద్రంలో చౌడుతండాలో సద్గురు శ్రీ సంతు సేవాలాల్



మహారాజ్ 283 జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజుల రెడ్డి. సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నాని, తనని ఆహ్వానించిన తండా ప్రజలకి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మంజులక్క యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**కొడిమ్యాల ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండలంలో సోమవారం రోజున చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ సిమెంట్ రోడ్ల కై తిప్పయ్య పల్లి, గ్రామంలో 10 లక్షలు, నల్లగొండ లో 15 లక్షలు, రామకిష్టాపూర్ లో 10 లక్షల నిధులతో పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే నల్లగొండ గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగిన ఈ మహోత్సవంలో చొప్పదండి శాసనసభ్యులు శ్రీ సుంకె రవిశంకర్ గారు హాజరైనారు. అర్చకులు కళ్యాణ అనంతరం శ్రీ స్వామివారి



తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జెడ్పీటీసీ పునుగోటి ప్రశాంతి, ఎంపీపీ మేనేని స్వర్ణలత, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కృష్ణారావు, కొడిమ్యాల సింగిల్విండో చైర్మన్ రాజ నరసింగరావు, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు పులి వెంకటేష్, వైస్ ఎంపీపీ పర్లపల్లి ప్రసాద్, ఆలయ ఈవో కాంతా రెడ్డి, చైర్మన్ సత్యనారాయణరావు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 18న మండల సర్వసభ్య సమావేశము

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** ఫిబ్రవరి 18, శుక్రవారము రోజు ఉ.11:00 గంటలకు సర్వసభ్య సమావేశము మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరములో ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ లంకపల్లి భాస్కర్ సోమవారం పాత్రికేయుల సమావేశంలో తెలిపారు. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018 ప్రకారము, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు జక్కుల అనితా రమేష్ యాదవ్ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున సభ్యులు వీలు కల్పించుకొని, సకాలములో హాజరు కావాలని ఎంపీడీఓ కోరారు.

## పరామర్శించిన మంత్రి

**బుగ్గారం ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం యశ్వంత్ రావు పేట గ్రామ వాస్తవ్యులు రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తాండ్ర సత్యనారాయణ రావు కుమారుడు తాండ్ర కిరణ్ రావు ఇటీవల మరణించగా ఈరోజు జరిగిన దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, జెడ్పిటిసి బాధినేని రాజేందర్ పరామర్శించారు. వారితో పాటు, ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి నాయకులు ముందస్తు అరెస్టు

**ధర్మపురి ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** భారత రాజ్యాంగాన్ని మార్చాలనే కెసిఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కేంద్రంలో తలపెట్టిన నిరసన కార్యక్రమాన్ని భగ్నం చేయాలనే ఉద్దేశంతో ఈరోజు ఉదయం బిజెపి మండల



పట్టణ అధ్యక్షులు సంగెపు గంగారాం. బెజ్జారపు లవన్ కుమార్. జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్. దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దొనకొండ నరేష్. కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు బండారి లక్ష్మణ్.అప్పల మల్లేష్ బాకి రాజేష్. నెరెళ్ల రాములు, గాజు భాస్కర్ లను ముందస్తు అరెస్టు చేసి పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

**కోరుట్లలో...**

కోరుట్ల లో కేసీఆర్ అనుచిత వ్యాఖ్యలును ఖండిస్తూ బిజెపి ఆధ్వర్యంలో తలపెట్టిన భారీ ర్యాలీ కి వెళ్లకుండా బిజెపి నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేసి స్టేషన్ కు తరలించారు.అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం అని కౌన్సిలర్ నరేష్ అన్నారు.అరెస్టు అయిన వారిలో కౌన్సిలర్ నరేష్,ప్రవీణ్ సింగ్, రాజశేఖర్,సాగర్,మహేష్,సాయి తదితరులు ఉన్నారు.

**కథలాపూర్‌లో......**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బిజెపి రాష్ట్ర పిలుపు మేరకు ర్యాలీ కి బయలుదేరుతున్నారన్న సమాచారం మేరకు పోలీసులు ముందస్తు అరెస్టులు చేసి స్టేషన్ కు తరలించారు. జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్ రెడ్డి, జిల్లా నాయకులు బద్రి సత్యం, జిల్లా బీజేవైఎమ్ ఉపాధ్యక్షుడు మల్యాల మారుతి, మండల అధ్యక్షుడు తోకల వినోద్, మండల నాయకులు ప్రమోద్, పుర్రె ప్రవీణ్, తెడ్డు మహేష్, మండల ప్రధాన కార్యదర్శి కోడి పల్లి అనిల్ రెడ్డి, దేశవెని సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# సంస్కార హీనంగా సీఎం కేసీఆర్ బాష

**నాటి ఉద్యమంలో కనిపించని వారు నేడు మంత్రులు**

**బోయిగూడలో బీజేపీ నేతల మీడియా సమావేశం**

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** సీఎం కేసీఆర్ మాట్లాడే బాష సంస్కార హీనంగా ఉందని, కేసీఆర్ తీరును ప్రజలంతా అసహ్యాయించుకుంటున్నారని సికింద్రాబాద్ మహంకాళి జిల్లా బీజేపీ ప్రెసిడెంట్ బూర్గుల శ్యాంసుందర్ గౌడ్ అన్నారు. సోమవారం బోయిగూడలోని బీజేపీ నేత ఆనంద్ యాదవ్ గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో కేసీఆర్ ను ఇష్టం వచ్చినట్లుగా తిట్టిన నాయకులు నేడు ఆయన దగ్గర మంత్రులుగా పనిచేస్తున్నారని అన్నారు. మలితరం ఉద్యమంలో ఏ ఒక్క రోజు కనిపించని మంత్రి తలసాని ఈ రోజు తెలంగాణ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలను వక్రీకరిస్తున్న టీ ఆర్ ఎస్ నేతలు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు బిల్లు సమయంలో తెలంగాణ కు మద్దతుగా బీజేపీ తరపున సుష్మా స్వరాజ్ చేసిన ప్రసంగాన్ని మరిచిపోయారా అన్ని ప్రశ్నించారు. కేవలం నలుగురు టీఆర్ఎస్ ఎంపీలతో తెలంగాణ రాలేదని, అప్పటి 158 మంది బీజేపీ ఎంపీల మద్దతు కూడ బిల్లు పాస్ కావడానికి ఉపకరించదన్న విషయాన్ని టీఆర్ఎస్ నేతలు గుర్తు



పెట్టుకోవాలన్నారు. ఆదివారం బన్సీలాల్ పేటలో శాంతియుత దీక్షకు రెండు రోజుల నుంచి సహకారం అందించిన పోలీసులు, దీక్ష రోజు మద్యాహ్నం ఉన్నట్టుండి మంత్రి తలసాని ఆదేశాలతో తమ దీక్షను భగ్నం చేయడానికి ప్రయత్నించారని ఆరోపించారు. ప్రజలంతా ప్రభుత్వ కక్షపూరిత చర్యలను, అవినీతి కార్యకలాపాలను గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో టీ ఆర్ ఎస్ నేతలను తరిమి కొట్టడం ఖాయమన్నారు.

కార్యక్రమంలో లోక్ సభ సెగ్మెంట్ పార్టీ ఆర్గనైజర్ టి. రాజశేఖర్ రెడ్డి, జిల్లా పార్టీ నాయకులు హరినాథ్ నాయీ, సారంగపాణి, సీకే. శంకర్, ఎస్.రాజు, టీవీఎన్ రాజేశ్, పెద్ది రవీందర్, అల్లబోయిన ఆనంద్ యాదవ్, కృష్ణమూర్తి, శివలింగం, పవన్, అమర్ నాథ్, కుర్మశంకర్, రఘురామ్, కృష్ణ, సదానంద్, సాయి రామ్ తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నేత, సీఎం కేసీఆర్ జన్మదినం

# మూడు రోజుల పాటు జన్మదిన సంబరాలు

**15,16,17 తేదీల్లో జిల్లా వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు - జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి**

**జనగామ ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** 60 ఏళ్ల తెలం గాణ ప్రజల ప్రత్యేక రాష్ట్ర కలను సాకారం చేసి, సాధించిన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న తెలంగాణ రాష్ట్ర సమితి అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి జన్మదిన వేడుకలను జనగామ జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని టిఆర్ఎస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు, జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సీఎం కెసిఆర్ జన్మదిన వేడుకలను ఈసారి మూడు రోజులపాటు ఒక సంబరంగా జరుపుకుందామని జిల్లా అధ్యక్షులు %ఠ% జెడ్పీ చైర్మన్ కార్యకర్తలకు సూచించారు.



**ఈ మూడు రోజుల పాటు పార్టీ శ్రేణులు నిర్వహించాల్సిన కార్యక్రమాల వివరాలు:**

ఈనెల 15వ తేదీ జనగామ జిల్లా పరిధిలో ఉన్న ఆసుపత్రులు, వృద్ధాశ్రమాలు, అనాధాశ్రమాల వంటి చోట్ల అన్నదానం, పండ్ల పంపిణీ, దుస్తుల పంపిణీ వంటి కార్యక్రమాలు, ఈ నెల 16 తేదీ జనగామ జిల్లా వ్యాప్తంగా రక్తదాన శిబిరాల ఏర్పాటు. ఈ నెల 17 తేదీ కెసిఆర్ జన్మదినం రోజున జనగామ జిల్లా వ్యాప్తంగా సర్వమత ప్రార్థనలు, మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు.

ఈ మూడు రోజుల పాటు సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలలో భాగంగా చేపట్టే కార్యక్రమాలను జనగామ జిల్లా ప్రజా ప్రతినిధులు, నాయకులు, పార్టీ శ్రేణులు, యువకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మనవి. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి %ఠ% జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెల్లి కృష్ణా రెడ్డి, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు పోకుల శివ కుమార్, జనగామ ఎంపిపి కళింగరాజు, రఘునాథ్ పల్లి మండల అధ్యక్షులు వారాల రమేష్, స్టేషన్ ఘణపూర్ ఎంపిటిసి గన్ను నర్సింహులు, చిల్పూర్ మండల రైతు కోఆర్డినేటర్ జనగాం యాదగిరి, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నామాల బుచ్చయ్య, పసుల ఎబెల్ తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ చిన్నమ్మ సుష్మా స్వరాజ్‌ను

# విస్మరించిన కెసిఆర్ ప్రభుత్వం

**కరీంనగర్, ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** తెలంగాణ ఉద్యమానికి బాసటగా నిలిచి, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన బిజెపి నేత, మాజీ కేంద్ర మంత్రివర్యులు, తెలంగాణ చిన్నమ్మ సుష్మా స్వరాజ్ ను టిఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించడం సరికాదని,తెలంగాణ



కల సాకారం లో భూమిక పోషించిన సుష్మా స్వరాజ్ జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు.బిజెపి నేత, మాజీ కేంద్ర మంత్రి సుష్మ స్వరాజ్ జయంతిని పురస్కరించుకొని కరీంనగర్లోని జ్యోతినగర్ లో గల సుష్మాస్వరాజ్ చౌరస్తాలో బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చడంలో సుష్మా స్వరాజ్ కీలక భూమిక పోషించారని, తెలంగాణ ఉద్యమానికి, రాష్ట్ర ఆవిర్భావానికి ఆనాడు బిజెపి పక్ష నేతగా గళమెత్తి పోరాటం చేశారని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి లు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బత్తుల లక్ష్మీ నారాయణ, కళ్లెం వాసుదేవ రెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు దురిశెట్టి సంపత్, జిల్లా అధికార ప్రతినిధులు బొంతల కళ్యాణ్ చంద్ర, అలివేలు సమ్మిరెడ్డి, మాసాడి ముత్యం రావు, సంకిడి శ్రీనివాసరెడ్డి, జాన పట్ల స్వామి, బిజెపి మీడియా కన్వీనర్ కటకం లోకేష్, మాడుగుల ప్రవీణ్ కుమార్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ, కార్పొరేటర్ రాపర్తి విజయ,రాచర్ల శ్రీనివాస్ (బాలు), జోన్ అధ్యక్షులు నరహరి లక్ష్మి రెడ్డి, సుధాకర్ పటేల్, శ్రీనివాస్, పబ్బల ఆంజనేయులు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సూర్యోదయ స్కూల్‌ను సందర్శించిన కొత్తగూడెం కలెక్టర్

**మెటుపల్లి ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** సూర్యోదయ హైస్కూల్లో పూర్వ విద్యార్థి అయినా భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ తాను చదివిన స్కూల్లో సందర్శించారు. చదువుకున్న రోజులు గుర్తు చేసుకొని తాను కూర్చున్న తరగతి గదులను చూసి పాత జ్ఞాపకాలు ఇప్పుడు చదువుకుంటున్న విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు కొద్దిసేపు క్లాసు రూములో కూర్చుని అనంతరం విద్యార్థులకు తాను చదువుతున్న రోజుల్లో ఉపాధ్యాయులు ఏ విధంగా విద్యా బోధన చేశారు. తాను ఈరోజు ఈ స్థాయిలో ఉన్నందుకు విద్య నేర్పిన గురువులకు ధన్యవాదాలు తెలుపుతూ మీరు కూడా మంచి భవిష్యత్తు ఉందని మంచిగా చదువుకోవాలని నాలాగా కలెక్టర్ కావాలని, ఆశలు డాక్టర్ కావాలని, ఆశలతో కాకుండా పట్టుదలతో చదివి దాన్ని నిజం చేసి చదువు చెప్పిన ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్



దొంతుల రాజ్ కుమార్, డైరెక్టర్ చెర్ల పెల్లి రాజేశ్వర్ గౌడ్, ప్రిన్సిపాల్ విజయ కుమారి, చర్లపల్లి అరుణ్ దీప్ గౌడ్, దొంతుల నిఖిల్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## అస్సాం ముఖ్యమంత్రిపై కేసు నమోదు చేయండి

**తరిగొప్పుల ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** మజి ఏఐసీసీ అగ్రనేత ఎంపీ రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి గారి పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలువెరు సంపత్ స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయాలని ఎస్.ఐ. డి. నరేష్ కు వ్రాతపూర్వకంగా రాసి ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ చైర్మన్ సంపత్ నాయక్, ఎస్.సి. సెల్ మండల అధ్యక్షుడు ప్రభాకర్ నర్సాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు సది, దామెర తమసు, కాత గాలయ్య, శ్రావణ్ రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పుల్వామా వీర జవానులకు అశ్రునివాళి

**మల్లాపూర్ ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** మూడు సంవత్సరాల క్రితం పుల్వామా దాడిలో వీర మరణం పొందిన వీర జవానులకి రేగుంట ఆల్ యూత్ అసోసియేషన్ & స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలు ధరించి 2 నిముషాలు మౌనం పాటించి నివాళులు అర్పించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రేగుంట ఆల్



యూత్ అసోసియేషన్ & స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు గనవేణి మల్లేష్ యాదవ్, స్పోర్ట్స్ క్లబ్ ఇంచార్జ్ మోతె రమేష్, నల్ల వినోద్, కోశాదికారి కత్తి నరేష్, క్యాషియర్ వేములవాడ దేవ రాజాం, బొల్లారపు రాజేందర్, ముస్తఫా స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సిటీలో స్కై 198వ ఫుడ్డు డ్రైవ్

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** సిటీలోని ప్రధాన రహదారుల వెంట ఉన్న ఫుట్ పాత్ లపై దిక్కు, మొక్కు లేకుండా బతుకునీడుస్తున్న అనాధలకు ఆదివారం స్కై ఫౌండేషన్ నిర్వాహకులు అన్నదానం నిర్వహించారు. గత 198 వారాలుగా తాము అన్నదానం చేస్తున్నామని, ప్రభుత్వం అనాధలు, అభాగ్యులను పట్టించుకొని వారికి షెల్టర్ ను ఇవ్వడంతో పాటు ఉపాధి పనులను చూపాలని స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ డా. వై. సంజీవ్ కుమార్ కోరారు. ఫుడ్డు డ్రైవ్ కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని, సభ్యులు నిశాంత్, అఖిల్, ఇర్ఫాన్, జతిన్, శ్రీనాథ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## మత్తు వదలదా...!

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** ప్రభుత్వ మద్యం విక్రయాలపై చూపుతున్న అమిత ఆసక్తి సామాన్యులకు శాపంగా మారుతోంది. మద్యం షాపుల సంఖ్య పెంపు...వైన్ షాపుల తెరిచి ఉంచే సమయం పెంచడం లాంటి మత్తెక్కించే ప్రభుత్వ నిర్ణయాలతో మందుబాబుల జీవితాలు ఇంకా చిత్తవుతున్నాయి. సోమవారం



మిట్ట మద్యాహ్నం పద్మారావు నగర్ నుంచి ముషీరాబాద్ చౌరస్తా కు వెళ్ళే దారిలోని కూడలి వద్ద ఉన్న ఓ వైన్ షాప్ వద్ద ఓ మందుబాబు ఫూట్గా తప్పతాగి, స్పృహ లేకుండా నడి రోడ్డుపై ఇలా పడిపోయి, నిద్రలోకి జారిపోయాడు. జనావాసాల సమీపంలో వైన్ షాపులకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో మందుబాబుల వికృత చేష్టలతో స్థానిక మహిళలు, పిల్లలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నతాధికారులు తమ సమస్యను పరిష్కారించాలని స్థానికులు కోరుతున్నారు.

## వృద్ధురాలికి దీన స్థితికి చలించి వృద్ధాశ్రమంలో చేర్చిన ఎమ్మెల్యే డా. సంజయ్

**జగిత్యాల ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** రాయికల్ మండల రామాజీపేట్ గ్రామానికి చెందిన రాజేశ్వరీ కొడుకులు పట్టించుకోకుండా వదిలేయటంతో అటుగా వెళ్తున్న



ఎమ్మెల్యే కు కూతురు సరళ విషయం తెలపగా వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఇంఛార్జి ఆర్డీవో మాధురి కి ఎమ్మెల్యే చరవాణి ద్వారా తెలపగా స్పందించిన అధికారులు రాజేశ్వరీ ని వృద్ధాశ్రమానికి పంపారు.

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మల్లారం గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ రాజయోగి సిద్దేశ్వర మహరాజ్ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంను సందర్శించి ఆలయ విశిష్టతను వివరించి 'శ్రీ తాపాల లక్ష్మీ నరసింహస్వామి'గా నామకరణం చేశారు.





## జనగామలో సుష్మా స్వరాజ్ జయంతి

**జనగామ ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా కార్యాలయంలో మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ సుష్మా స్వరాజ్ జయంతి సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బిజెపి జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శులు సౌడ రమేష్, శివరాజ్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ విషయంలో సుష్మా స్వరాజ్ చేసిన కృషి అమోఘమని యావత్ తెలంగాణ ప్రజల పక్షాన నిలబడి తెలంగాణ బిల్లు పార్లమెంటు లో పాస్ కావడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. తెలంగాణ ప్రజల గుండెల్లో చిన్నమ్మ గా చిరస్థాయిగా నిలిచిపోయారని, తెలంగాణ ప్రజలకు ఆదర్శమని వారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పవన్ శర్మ, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు మహిపాల్, జిల్లా నాయకులు జంగా బాలయ్య, ఆఫీస్ సెక్రటరీ శ్రీకాంత్, యువ మోర్చా బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ పార్వతి పరమేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన
### పాల్గొన్న మంజుల రెడ్డి

**చిగురుమామిడి ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** కోహెడ మండలం సోమారపుపల్లి గ్రామంలో శ్రీ పార్వతి పరమేశ్వర విగ్రహం ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న



సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజుల రెడ్డి. మంజుల రెడ్డి మాట్లాడుతూ.... ప్రాచీన ఆలయ అభివృద్ధి లో పాల్గొన్నా ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియచేశారు. సోమరపుపల్లి గ్రామ ప్రజలు ఆలయ అభివృద్ధిలో కలిసి కట్టుగా ఉండి పూర్తి చేసి అందరికి ఆదర్శంగా నిలిచారన్నారు. విగ్రహ ప్రతిష్టాపన లో పాల్గొనడం తన అదృష్టం అని అందరు సంతోషంగా ఉండాలి అని కోరుకుంటూ, నన్ను ఆహ్వానించిన గ్రామ ప్రజలుకి, ఆలయ కమిటీ కి ధన్యవాదములు తెలియచేశారు. అనంతరం గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ వారు మంజుల రెడ్డి ని శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలక మండలి, గ్రామ ప్రజలు, మంజులక్క యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్యార్వీ వేడుకలు

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** బన్సీలాల్ పేట డివిజన్ రైల్ కళారంగ్ వక్ఫోర్డు బస్తీలో ఆదివారం స్థానిక ముస్లిం సోదరులు గ్యార్వీ పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కార్పొరేటర్ కుర్మ హేమలత లక్ష్మీపతి ఆధ్వర్యంలో వందలాది మందికి అన్నదానం



నిర్వహించారు. కార్యక్రమంలో బస్తీ ప్రెసిడెంట్ అక్బర్, నాయకులు జేఎస్ఆర్ నర్సింగ్ రావు, రజక్, లక్ష్మీపతి, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వెల్గటూర్‌లో కుట్టుశిక్షణ కేంద్రానికై వినతి

**కరీంనగర్ ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కప్పారావు పేట గ్రామంలో ఎస్సి కార్పోరేషన్ ద్వారా ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని కరీంనగర్ లో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను కలిసి మహిళలు కోరారు. మంత్రి ఈశ్వర్ సానుకూలంగా స్పందించి ఎస్సీ



కార్పొరేషన్ జిల్లా అధికారి ఈ.డి లక్ష్మీ నారాయణ గారికి చరవాణీ లో మాట్లాడి, కప్పారావు పేట గ్రామంలో 35 మహిళలకు కుట్టు మిషన్, శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించారు. మాజీ మండల శాఖ అధ్యక్షులు మూగల సత్యం, ఉప సర్పంచ్ బత్తిని భరత్ పాల్గొన్నారు.

## రాజా నరసింహారావుకు ప్రైడ్ ఇండియా2022 సేవా పురస్కారం

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** స్పజన ఆర్ట్స్ క్రియేషన్స్ ఆధ్వర్యంలో సాహిత్యం, కళా, సేవా రంగాల్లో విశేష కృషి చేసిన ప్రముఖులకు ప్రైడ్ ఇండియా 2022 పురస్కారాలను అందచేశారు. సిటీలోని సుల్తాన్ బజార్ లోని శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాష నిలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. పలు సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ విశేష కృషి చేస్తున్న సికింద్రాబాద్ కు చెందిన రాజా నరసింహారావు కు ఈసందర్భంగా ప్రైడ్ ఇండియా అవార్డు 2022 ను బహుకరించారు. ఈ పురస్కారంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని, మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి ఇదో బూస్టర్ గా పనిచేస్తుందని అవార్డు గ్రహీత రాజా నరసింహారావు అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ



బసవరాజు సరయూ, డాక్టర్ వేణుగోపాలచారి, రిటైర్డ్ జడ్జీ బూర్గుల మధుసూదన్, టీఎస్ జీపీఏ జనరల్ సెక్రటరీ రామచంద్రరావు, తెలంగాణ జాగృతి ప్రెసిడెంట్ దాసరి రమ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి

**తరిగొప్పుల ఫిబ్రవరి 12 (ప్రజామంటలు):** తరిగొప్పుల మండలంలోని అక్కరాజుపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా పని చేస్తున్న స్నేహలత మరియు ఉపాధ్యాయురాలు గౌతమీ పర్వీన్, బదిలీపై వెళ్తున్న సందర్భంగా వీడ్కోలు కార్యక్రమాన్ని



ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అందించిన సేవలు మరువలేనివని గామాసర్పంచ్ వీరేందరు అన్నారు. పాఠశాల చైర్మన్ కనకరాజు మాట్లాడుతూ ఈ పాఠశాలకు వచినప్పటి నుండి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు సంస్కారంతో కూడిన సృజనాత్మక విద్యను అందించారని కొనియాడారు. ముఖ్యంగా కూలీల పిల్లలను పాఠశాలలో చేర్పించి విద్యాబుద్ధులు నేర్పించడం తో పాటు స్వచ్ఛత పరిశుభ్రత కూడా నేర్పించారు అని తెలిపారు. తద్వారా స్వచ్ఛత విషయంలో పాఠశాలకు పిల్లలను అత్యుత్తమంగా తీర్చెల కృషి చేశారన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులకు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. మరియు ఈ కార్యక్రమంలో ప్రస్తుతం ఉన్న ఉపాధ్యాయులు రాములు, ఉమేష్, ఉప సర్పంచ్ అరుణ, వార్డు సభ్యులు యాదగిరి, రమేష్ అంగన్వాడీ టీచర్లు రజిత, రమ, పాల్గొన్నారు.

## గంజాయి నివారణకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

**బుగ్గారం ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** మండలంలో గంజాయి పెంపకం, వాడకం పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాలని & మండలంలో ఎవరైనా గంజాయి సేవిస్తున్నట్లుగానీ పెంచుతున్నట్లు గానీ అనుమానం



కలిగితే అలాంటి వారిపై ఉక్కుపాదం మోపి గంజాయి నివారణకు ప్రతీ ఒక్కరూ బాధ్యతతో కృషి చేయాలని బుగ్గారం మండల జెడ్పిటిసి బాధినేని రాజేందర్ పిలుపునిచ్చారు. గంజాయి బారిన పడకుండా చూసి భవిష్యత్ యువతను సంపూర్ణ ఆరోగ్యంగా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని, సమాజంలో అనేక అనర్థాలకు మాదకద్రవ్యాలే ప్రధాన కారణమని కాబట్టి మాదకద్రవ్యాల వ్యాప్తిని కూకటివేళ్లతో సహా పెకిలించడానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా బుగ్గారం మండల జెడ్పిటిసి బాధినేని రాజేందర్ తెలియజేసారు. సోమవారం బుగ్గారం మండల పరిషత్ కార్యాలయంలో ఎక్సయిజ్ శాఖ ధర్మపురి వారి ఆధ్వర్యంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి తిరుపతి అధ్యక్షతన "గంజాయి వద్దు – ఆరోగ్యం ముద్దు" అనే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బుగ్గారం మండల పరిషత్ ఉపాధ్యక్షులు జోగినిపెల్లి సుచెందర్, బుగ్గారం గ్రామ సర్పంచ్ మూల సుమలత శ్రీనివాస్ గౌడ్, బుగ్గారం మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గాలిపల్లి మహేష్, మండల పరిషత్ కో–ఆప్షన్ సభ్యులు అబ్దుల్ రహమాన్, ధర్మపురి ఎక్సయిజ్ శాఖ సిఐ ముత్యం, ఎస్ఐ రవి, బుగ్గారం మండల తహసీల్దార్ ఫారూఖ్, ఎంపిఓ అబజల్మియా, బుగ్గారం మండల ఎస్ఐ సందీప్, ఆర్ఐ తిరుపతి, మరియు వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపిటిసిలు, తదితర ప్రజాప్రతినిధులు మరియు మండలంలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గాంధీ మార్గం అందరికీ ఆచరణీయం : కన్న పరశురాములు

**జనగామ ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** శాంతి సౌభ్రాతృత్వం ప్రభోదించే గాంధీ సూత్రాలు ప్రతి ఒక్కరికీ



ఆచరణీయం అని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ జనగామ జిల్లా అధ్యక్షుడు కన్న పరశురాములు అన్నారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర కమిటీ పక్షాన జనగామ జిల్లా కేంద్రంలో పలువురు అధికార అనధికార ప్రముఖులను కలసి గత రెండు రోజులుగా గాంధీ డైరీని ప్రదానం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ సూత్రాలతో కూడిన డైరీని చూసిన ప్రతి ఒక్కరూ అభినందించారని తెలిపారు.

అహింసా మార్గం ద్వారా ప్రతి పనిని సాధించ వచ్చని గాంధీజీ ప్రత్యక్షంగా ఆచరించి చూపారని అందుకే ఆయన మనకు మార్గదర్శి అయ్యారని అన్నారు. జిల్లా కలెక్టర్ శివలింగయ్య, డి.సి.పి. సీతారామారావు, జిల్లా విద్యాశాఖాధికారి రాములు, లయన్స్ జిల్లా గవర్నర్ ముచ్చ రాజిరెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారి మధు మోహన్, ఐ.ఎం.ఏ. తక్షణ పూర్వ అధ్యక్షులు డా డి. లవకుమార్ రెడ్డి, సీనియర్ న్యాయవాది బార్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షుడు వి. ప్రసాద రావు, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి శ్రీనివాస్, ఏకశిల విద్యా సంస్థల కార్యదర్శి చిత్రా ఉపేందర్ రెడ్డి, ఆవోపా జిల్లా అధ్యక్షుడు గంగిషెట్టి ప్రమోద్ కుమార్, వికాస్ ఫార్మసీ కళాశాల కార్యదర్శి కే. రాజశేఖర్ రెడ్డి తదితర ప్రముఖులకు గాంధీ డైరీని ప్రదానం చేసినట్లు పరశురాములు తెలిపారు.

## అస్సాం ముఖ్యమంత్రి హేమంత్ బిస్వా శర్మపై వెంటనే క్రిమినల్ చర్యలు తీసుకోవాలి

**బుగ్గారం ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రలో గల పోలీస్ స్టేషన్ లో గత



రెండు రోజుల క్రితం 11/02/2022 రోజున మాజీ ప్రధానమంత్రి దేశం కోసం తన ప్రాణాలు అర్పించిన స్వర్గీయ రాజీవ్ గాంధీ తనయుడు ప్రస్తుత ఎంపీ రాహుల్ గాంధీ ని కించపరుస్తూ సభ్యసమాజం తల దించుకునేలా అసభ్యకరంగా దేశ వ్యాప్తంగా విద్వేషాలను రెచ్చగొట్టి తద్వారా రాజకీయ లబ్ది పొందడాని కొరకు ఒక బాధ్యతయుతమైన ముఖ్యమంత్రి హెూదాలో ఉండి ఒక సంస్కారవంతమైన పార్టీ అని చెప్పుకునే పార్టీలో ఉంటూ కుసంస్కారమైన, సిగ్గుమాలిన వాక్యలు చేసిన అస్సాం ముఖ్యమంత్రి హేమంత్ బిస్వా శర్మ పై వెంటనే క్రిమినల్ చర్యలు తీసుకోవాలని బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన స్థానికి పోలీస్ స్టేషన్ లో ఎస్.ఐ. జి. సందీప్ కి పిర్యాదు ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్, నగునూరి నర్సాగౌడ్, రామగౌడ్, బిర్సూర్ తిరుపతి, శ్రీనివాస్, ఏనుగందుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అంబటి సత్తెన్న ఆశయ సాధన కోసం ప్రజా ఉద్యమాలు



**జనగామ ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** సిపిఎం జనగామ జిల్లా సీనియర్ నాయకులు కామ్రేడ్ అంబటి సత్యనారాయణ ఆశయ సాధన కోసం ప్రజా ఉద్యమాలు చేపడతామని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో అంబటి సత్యనారాయణ ప్రథమ వర్ధంతి సభ ఏదునూరి వెంకట్రాజం అధ్యక్షతన జరుగగా సత్యనారాయణ చిత్రపటానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కనక రెడ్డి మాట్లాడుతూ....అంబటి సత్యనారాయణ, తాను మరణించేంతవరకు నమ్మిన సిద్ధాంతం మార్క్సిజం లెనినిజం వెలుగులో 40 సంవత్సరాలు సిపిఎం పార్టీలో పని చేశారని అన్నారు. ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా ఎర్రజెండా వదిలి పెట్టకుండా పార్టీ బలోపేతం కోసం కృషి చేశారని అన్నారు. కూలీలు, కార్మికులు, గీత కార్మికుల సమస్యల పై అనేక పోరాటాలు చేపట్టారని అన్నారు. ఈ వర్ధంతి సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, ఇర్రి ఆహల్య, పార్టీ సీనియర్ నాయకులు బోట్ల శ్రీనివాస్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, పి. ఉపేందర్, ఎన్నపూస కుమార్, జోగు ప్రకాష్, భూక్యా చందునాయక్ యండి అజారుద్దీన్, పార్టీ ప్రజాసంఘాల నాయకులు వెంకట్ మల్లయ్య, కల్యాణం లింగం, తాండ్ర ఆనందం మల్లేష్ రాజ్, దడిగే సందీప్, ఉమా, యాదలక్ష్మి, అజ్మీర సురేష్, అనిల్ చవాన్, గణేష్, రమేష్ పాల్గొన్నారు.

## జాతర అభివృద్ధి పనులు పూర్తి

**తరిగొప్పుల ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** మండలం లోని బొంతగట్టునాగారం బొత్తలపర్రె గ్రామాల శివారు నందు శ్రీ ఏడుపోచమ్మల గుడి దగ్గర సమ్మక్క సారలమ్మ జాతరకు ప్రభుత్వం ద్వారా ఎనిమిది లక్షలు రూపాయలు మరియు వివిధ టెండర్ల ద్వారా ఒక లక్ష డెబ్బై వేల రూపాయలు వచ్చినవి, ఇక్కడికి భక్తులు దాదాపుగా 20వేల నుండి 25వేల వరకు భక్తులు దేవతల శ్రీ సమ్మక్క సారలమ్మ దర్శనానికి వస్తారని అంజన వేసినారు. మరియు తాత్కాలిక మరుగుదొడ్లు నీటి సౌకర్యాలు పూర్తి అయినట్లుగా కార్యలయము పనులు ముమ్మారంగా నడుస్తున్నాయి అని చైర్మన్ కుర్ర మల్లయ్య మరియు ఈరు గ్రామాల సర్పంచులు తెలిపారు.





## అసోమ్ సీఎంపై కాంగ్రెస్ ఫిర్యాదు

**ధర్మపురి ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** ధర్మపురి పోలీస్ స్టేషన్‌లో రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అస్సాం ముఖ్యమంత్రిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేసారు. వీరిలో ధర్మపురి కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు సంగనభట్ల దినేష్, వేముల రాజేష్, చిలుముల లక్ష్మణ్, అశెట్టి శ్రీను, సీపతి సత్యనారాయణ, గరిగే రమేష్, రఫియోద్దీన్, మహేందర్, అయ్యోరి మహేష్, విజయ్ బాబు, మసూద్, రాజన్న, తదితరులు ఉన్నారు.

## ఎన్నారై దంపతుల ఔదార్యం
## పేద విద్యార్థులకు సైకిళ్ల పంపిణి

**ధర్మపురి ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** తమ ఇద్దరు కూతుళ్ళ జన్మదినం సందర్భంగా ఓ ఎన్నారై దంపతులు ముగ్గురు పేద విద్యార్థులకు సోమవారం సైకిళ్లను పంపిణీ



చేశారు. ఆంధ్రప్రదేశ్ నెల్లూరు జిల్లాకు చెందిన ఎనుముల మాధురి, శ్రీకాంత్ లు అమెరికాలో స్థిరపడ్డాడు. తమ కూతుళ్ల హాసిని, సంవిధ ల జన్మదినం ఈ సందర్భంగా పేదవారికి ఏదైనా సహాయం చేయాలని నిర్ణయించుకున్నారు. మాధురి తన ఫేస్బుక్ మిత్రుడైన ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ ను ఫోన్ ద్వారా సంప్రదించి తమ తరఫున పేదవారికి సాయం చేయాలని కోరుతూ రూ.15 వేలు పంపించారు. దాంతో రమేష్ మూడు సైకిళ్లను కొనుగోలు చేసి మండలంలోని రాజారం లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు రావులపెల్లి వెంకటరమణతో కలిసి సోమవారం రమేష్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయునికి ఘనమైన వీడ్కోలు

**జనగామ ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** ఉపాధ్యాయులు పి. అంజయ్య సేవలు ప్రశంసనీయమని పలువురు కొనియాడారు. సోమవారం జనగామ జిల్లా లింగాల



ఘనపురం మండలం లోని కుందారం ప్రాథమిక పాఠశాలలో పని చేసి పెండెం అంజయ్య సిద్దిపేట జిల్లాకు బదిలీ పై వెళ్ళిన సందర్భంగా జరిగిన వీడ్కోలు సమావేశంలో పలువురు పాల్గొని అన్నారు. ప్రధానోపాధ్యాయులు కె. కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో 11 సంవత్సరాలుగా క్రమశిక్షణతో పని చేసి, పిల్లల, గ్రామస్తుల అభిమానాన్ని చూరగొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కుందారం గ్రామ సర్పంచ్ శాడ సుగుణ రాములు, ఎంపీటీసీ మందపురం రజిత ఉపేందర్, వార్డ్ మెంబర్ చిర్ర వీరాస్వామి, టి.ఆర్.ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు లోక్కుంట్ల ఆగరాజు, నెల్లుట్ల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శ్రీనివాసులు, సి.ఆర్.పి. జ్యోతి, నూతనం గా విధుల్లో చేరిన లావణ్య ఉపాధ్యాయ సిబ్బంది పి. భాస్కర్, టి.నవీన్ కుమార్ పాఠశాల పిల్లలు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉచిత సహాయ ఉపకరణములు పంపిణీ

**జనగామ ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలో దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన ఉచిత సహాయ ఉపకరణములు (స్కూటీలు & ట్రై



సైకిల్స్) జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, జనగామ జిల్లా పరిషత్ చైర్మన్, టి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ అధికారి జయంతి, సిడిపిఒ రమాదేవి, పిఎసిఎస్ చైర్మన్ మహేందర్ రెడ్డి, ఎంపిపి కళింగరాజు, తెలంగాణ దివ్యాంగుల సమితి రాష్ట్ర అధ్యక్షులు శంకర్, మహిళా జెఎసి అధ్యక్షులు బోట్ల సుమతి, తెలంగాణ వికలాంగుల వేదిక అధ్యక్షులు మేకల సమ్మయ్య, ఎన్.పి.ఆర్.డి వర్కింగ్ ప్రెసిడెంట్ కిషన్, దామెర రమేష్, వి.హెచ్.పి.ఎస్ అధ్యక్షులు కుమార్, నగేష్, అధ్యక్షులు చందు, గణేష్, నవ తెలంగాణ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ పాల్గొన్నారు.

## పరిష్కారం లేని ప్రజావాణి, డయల్ యువర్ కలెక్టర్
### - దొగ్గలీ శ్రీధర్

**కరీంనగర్, ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** గత కొన్ని సంవత్సరాల నుండి ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు నిర్వహించే ప్రజా సమస్యలు తెలుసుకునే కార్యక్రమం ప్రజావాణి. కానీ ఈ ప్రజావాణి కార్యక్రమంలో న్యాయం జరుగుతుందని అర్జీలు పెట్టుకున్న ఇంతవరకు కూడా సమస్య సమస్యగానే మిగిలిపోతుంది. ఎన్నిసార్లు సమస్య లిఖితపూర్వకంగా, ఆన్లైన్ చేయించి ఇచ్చిన అవి సంబంధిత ఆఫీసులో చెత్త బుట్టలకే పరిమితం అవుతున్నాయి. ప్రజావాణి నిర్వహించే సంబంధిత అధికారులను అడిగితే పరిష్కారం కాకుంటే కోర్టుకు వెళ్ళు అని ఇష్టం ఉన్నట్లుగా సమాధానం ఇస్తున్నారు.

ఒక్కొక్కరు పరిష్కారం దొరుకుతుందని ఎక్కడినుంచో వచ్చి దరఖాస్తులు ఇస్తూ ఇంకా పరిష్కారం దొరుకుతుందని పడిగాపులు కాస్తూ, చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు. అయినా పరిష్కారం దొరకకా దీనివలన ప్రభుత్వ ఉద్యోగులకు టైం పాస్ అవుతుంది తప్ప సామాన్యులకు ఎటువంటి న్యాయం జరగడం లేదు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తగిన చర్యలు తీసుకొని న్యాయం చేయగలరని సమాచార హక్కు పరిరక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు దొగ్గలి శ్రీధర్ డిమాండ్ చేస్తున్నాము అన్నారు.



## అస్సాం సీఎంపై క్రిమినల్ చర్యలు తీసుకోండి

### పోలీసులకు మాజీ మంత్రి మర్రి ఫిర్యాదు

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 14 ( ప్రజామంటలు):** రాహుల్ గాంధీ పితృత్వాన్ని ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేసిన అస్సాం ముఖ్యమంత్రి హిమంత శర్మ బిస్వాపై వెంటనే ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి క్రిమినల్ చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి సిటీలోని లాలగూడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈమేరకు ఫిర్యాదు లేఖను ఇన్ స్పెక్టర్ ఆంజనేయులుకు అందచేశారు. ఈసందర్భంగా మర్రి శశిధర్ రెడ్డి మాట్లాడుతూ.... రాహుల్ గాంధీ మాతృమూర్తి సోనియా గాంధీ శీలం, పవిత్రతపై ప్రశ్నించడం మహిళల ప్రాథమిక హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుందన్నారు. ఐపీసీ సెక్షన్లు 294 బి, 354 ఆర్/డబల్యూ 505 మరియు 509 కింద అస్సాం సీఎంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట మాజీ కార్పొరేటర్లు ఎంఆర్. శ్రీనివాస్, వసంత నర్సింగరావు యాదవ్, నాయకులు బాలకృష్ణ,

## భోలక్ పూర్ స్కూల్‌లో అదనపు తరగది గదులు నిర్మించండి

### మంత్రి తలసానికి విజ్ఞప్తి

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** బన్సీలాల్ పేట డివిజన్ భోలక్ పూర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో అదనపు తరగతి గదులు నిర్మించాలని పాఠశాల విద్యార్థుల



తల్లిదండ్రులు సోమవారం మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ ను కలసి వినతిపత్రం సమర్పించారు. అలాగే ఎనిమిదవ తరగతి ప్రవేశపెట్టాలని, మన బస్తీ మన పాఠశాల పథకంలో తమ పాఠశాలను చేర్చాలని కోరారు. స్పందించిన మంత్రి తన పూర్తి సహాకారం ఉంటుందని హామినిచ్చారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల సాధన కమిటీ కన్వీనర్ ఈ.చంద్రశేఖర్, కో కన్వీనర్ లు బి. నర్సింగరావు, విజే. శేషగిరిరావు, హెడ్మాస్టర్ కే.మల్లికార్జున రెడ్డి, టీ ఆర్ ఎస్ నాయకులు ఎం.ఏ. ఫాహిమ్, ఎన్ ప్రేమ్ కుమార్, వెంకటేశం రాజు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం దామోదరం సంజీవయ్య జయంతి

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** దివంగత ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతిని పురస్కరించుకుని సోమవారం నగరంలోని సంజీవయ్య



పార్కులో ఆయన చిత్రపటం వద్ద పలువురు కాంగ్రెస్ ప్రముఖులు పుష్పాంజలి ఘటించారు. ఈసందర్భంగా దామోదరం సంజీవయ్య ఉమ్మడి రాష్ట్రానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన బడుగుల సంక్షేమానికి చేసిన కృషిని మరవలేమన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రులు మర్రి శశిధర్ రెడ్డి, జి. వినోద్ లతో పాటు కాంగ్రెస్ సీనియర్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'ముచ్చింతల్' తెలంగాణాకు పర్యాటక తలమానికం

### మాజీ మంత్రి రాజేశం గౌడ్

**హైదారాబాద్ ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** శంషాబాద్ సమీపంలోని ముచ్చింతల్ లో ఏర్పాటు చేసిన ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద విగ్రహం, 216 అడుగుల ఎత్తు గలిగిన



శ్రీ రామానుజుల విగ్రహం ఉన్న శ్రీరామనగరం తెలంగాణా రాష్ట్రానికి గర్వకారణంగా నిలుస్తుందని జి రాజేశం గౌడ్ గారు ఆకాంక్షించారు. శ్రీ రామానుజ సహస్రాబ్ది సమారోహ కార్యక్రమం సందర్భంగా, విగ్రహాన్ని సందర్శించిన జి రాజేశం గౌడ్ మాట్లాడుతూ%ొా%. రాష్ట్ర ముఖ్యమంత్రి మార్గదర్శకంలో చేపట్టిన యాదాద్రి పునర్నిర్మాణ ఆలయం హైదరాబాద్ కు ఒక వైపు అద్భుత దర్శనీయ క్షేత్రంగా మారనుండగా, మరో వైపు 216 అడుగుల ఎత్తైన సమతా మూర్తి విగ్రహం (స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీ) కలిగిన ముచ్చింతల్ మరో అద్భుత క్షేత్రంగా మారనుందని ఆకాక్షించారు.

## ఫైనాన్షియల్ లిటరసీ వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన అదనపు కలెక్టర్

**జనగామ ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** ఫైనాన్షియల్ లిటరసీ వీక్-2022 పోస్టర్ ను జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ సోమవారం ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్



కార్యాలయంలో పోస్టర్ విడుదల అనంతరం ఆయన మాట్లాడుతూ.... "సెంటర్స్ ఫర్ ఫైనాన్షియల్ లిటరసీ ప్రాజెక్ట్ కు అధికారులు మద్దతునందించాలన్నారు. అవసరమైన సహకారం పంచాయతి, మండల స్థాయి ప్రభుత్వ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రిజర్వ్ బ్యాంక్ సాధారణ ప్రజలకు అవసరమైన ఆర్థిక అవగాహన సందేశాలను వ్యాప్తికి ఫైనాన్సియల్ లిటరసీ థీమ్ ఆధారిత మాస్ మీడియా ప్రచారాలను చేపట్టిందని, సురక్షితమైన డిజిటల్ లావాదేవీలను నిర్ధారించే ఉద్దేశ్యంతో "గో డిజిటల్, గో సెక్యూర్" అనే థీమ్‌పై ఫిబ్రవరి 14 నుండి 18 వరకు చేపడుతున్న ప్రచార కార్యక్రమాలకు సహకరించాలన్నారు. ఈ సంవత్సరం డిజిటల్ లావాదేవీల సౌలభ్యం, భద్రత/సురక్షితమైన అనుభూతి, వినియోగదారులకు రక్షణ లాంటి వాటిపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నందున ఈ అవకాశాన్ని అందరు వినియోగించు కోవాలన్నారు. ప్రతి వ్యక్తికి ఆర్థిక అక్షరాస్యత సందేశాలను తెలిసేలా వారోత్సవాలు చేపట్టమన్నారు. ఫిబ్రవరి 14న అన్ని ప్రధాన బ్యాంకుల కంట్రోలర్‌లు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సమక్షంలో పోస్టర్‌లు, టీవీ కమర్షియల్స్‌ని ఆవిష్కరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ. పీడీ రాంరెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

## పట్టణములో తాగు నీటి సమస్యలు తలెత్తకుండా చూడాలి

### - చైర్ పర్సన్ డా. బోగ శ్రావణి

**జగిత్యాల ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** పురపాలక సంఘ కార్యాలయములో నీటి సరఫరా కార్మికులతో



సమీక్ష సమావేశము నిర్వహించిన మునిసిపల్ చైర్ పర్సన్ డా. బోగ శ్రావణి ప్రవీణ్. ఈ సందర్భముగా పట్టణములో నీటి సరఫరా ద్వారా పలు సమస్యలు తలెత్తుతున్న దృష్ట్యా పురపాలక సంఘ నీటి సరఫరా అధికారులు మరియు కార్మికులతో సమీక్ష సమావేశము ఏర్పాటు చేసి, రానున్న వేసవి కాలము దృష్ట్యా పట్టణములో తాగు నీటి సమస్యలు తలెత్తకుండా చూడాలి. పైప్ లైన్ లీకేజీలు గుర్తించి వేను వెంటనే లీకేజిలను అరికట్టుట. పలు వార్డులలో ఉన్న హ్యాండ్ బోర్ రిపైర్లు ఉన్నవాటిని గుర్తించి అట్టి వాటిని రిపేర్ చేయించి ప్రజలకు అందుబాటులో వుండే విధముగా ఏర్పాట్లు చేయాలి. మిషన్ భగీరత పైప్ లైన్ వలన ఏర్పడిన సమస్యలను త్వరగా పూర్తి చేయుట. ఇప్పటికే పట్టణములో పూర్తి అయిన మిషన్ భగీరత పైప్ లైన్ ద్వారా ప్రతి ఇంటికి నల్ల కనెక్షన్లు అందేలా చూడాలి. పట్టణములోని అన్ని వార్డులలో నీటి సరఫరా నిమిత్తము వార్డ్ సభ్యులతో పరస్పర సమన్వయముతో ఉంటూ తలెత్తుతున్న సమస్యలను గుర్తించి అట్టి వాటిని వెను వెంటనే పరిష్కరించుటకు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశములో ఏ.ఈ. శరణ్ తేజ మరియు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అస్సాం ముఖ్యమంత్రిపై క్రిమినల్ కేసు పెట్టి, వెంటనే ఆయనను సీఎం పదవి నుండి బర్తరఫ్ చేయాలి: అంజనీ కుమార్

**కరీంనగర్, ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు, రాహుల్ గాంధీ పై అస్సాం సీఎం హిమంత బిస్వా శర్మ చేసినటువంటి




అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ వైదుల అంజనీ కుమార్ ఆధ్వర్యంలో కరీంనగర్ మూడవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి క్రిమినల్ కేసు పెట్టమని ఫిర్యాదు ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాహుల్ గాంధీ పై అస్సాం సీఎం హిమంతా బీస్వా శర్మ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను. అస్సాం సీఎం ను బర్తరఫ్ చేయాలి. ఒక భారతదేశ పౌరుడిగా, పార్లమెంట్ సభ్యుడిగా రాహుల్ గాంధీ సర్జికల్ స్ట్రైక్ గురించి ఆధారాలు అడిగితే తప్పేంటి అని, ఇది బీజేపీ నాయకుల కుసంస్కారనికి నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో 3 టౌన్ ఏరియా నగర్ కాంగ్రెస్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు నేత శ్రీనివాస్, రోళ్ల సతీష్ కుమార్, దికొండ శేఖర్ బాబు, మహమ్మద్ షాహిన్ షా, ముక్క భాస్కర్, యనమల మంజుల, దండి రవి, మంద హేష్, జిడి రమేష్, సర్వర్, ఇమ్రాన్, అజ్మత్ తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీవారి భక్తులకు శుభవార్త

### నేడు విడుదల కానున్న సర్వదర్శన టిక్కెట్లు.

**తిరుమల,ఫిబ్రవరి14:** శ్రీవారిని దర్శించుకోవాలనుకునే భక్తులకు శుభవార్త. కరోనా కారణంగా నిలిపివేసిన ఆఫ్‌లైన్ సర్వదర్శనం టికెట్లను పునరిద్ధరించాలని టీటీడీ నిర్ణయించింది. ఈ మేరకు నేటి నుంచి ఈ టికెట్లను భక్తులకు అందుబాటులోకి తీసుకురానుంది. ఈనెల 16వ తేదీ దర్శనం కోసం 15న ఉదయం 9 గంటలకు టీటీడీ టోకెన్లు జారీ చేయనుంది. తిరుపతిలోని భూదేవి కాంప్లెక్స్, శ్రీనివాసం కాంప్లెక్స్, శ్రీ గోవింద రాజ స్వామి సత్రాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ల ద్వారా ఈ సర్వదర్శనం టోకెన్లు జారీ చేసేందుకు టీటీడీ ఏర్పాట్లు చేసింది. నిత్యం 15 వేల సర్వదర్శనం టోకెన్లు జారీ చేయాలని టీటీడీ ఏర్పాట్లు చేసింది. కరోనా కారణంగా 2020 మార్చి తర్వాత ఆఫ్‌లైన్‌లో సర్వదర్శనం టోకెన్ల జారీని టీటీడీ నిలిపేసింది. ప్రస్తుతం కరోనా కేసులు క్రమంగా తగ్గుముఖం పడుతుండటంతో భక్తులకు సర్వ దర్శనం టోకెన్లు ఇచ్చేందుకు టీటీడీ సమాయత్తమైంది. కాగా, రెండేళ్ల తర్వాత మొదటిసారిగా అత్యధిక సంఖ్యలో సర్వదర్శనం టోకెన్లను టీటీడీ విడుదల చేస్తోంది. గతేడాది రోజుకు 2 వేల చొప్పున ఆఫ్‌లైన్ సర్వదర్శనం టికెట్లు జారీ చేసినా.. కొవిడ్‌కు తోడు భక్తుల రద్దీ దృష్ట్యా టీటీడీ వాటిని నిలిపేసింది. ప్రస్తుతం ఆన్ లైన్ లో మాత్రమే రోజుకు 5 వేల చొప్పున శ్రీవారి సర్వదర్శనం టోకెన్లను ప్రతి నెల విడుదల చేస్తోంది. ప్రస్తుతం టీటీడీ ప్రత్యేక ప్రవేశ దర్శనం (రూ.300 టికెట్లు), వర్చువల్ సేవా, వీఐపీ సిఫార్సులు, ఆన్ లైన్ సర్వదర్శనం టోకెన్లు ఉన్న



వారికి మాత్రమే శ్రీవారి దర్శనం కల్పిస్తున్నారు. దీంతో ప్రతిరోజు 2,530 మంది భక్తులు శ్రీవారిని దర్శించు కుంటున్నారు. ఇప్పుడు ఆఫ్‌లైన్‌లో ప్రతిరోజు15 వేల టోకెన్లు జారీ చేసేందుకు టీటీడీ సిద్ధమైంది. దీంతో నిత్యం శ్రీవారిని దర్శించుకునే భక్తుల సంఖ్య 40 వేలు దాటే అవకాశం ఉంది. 16వ తేదీన శ్రీవారిని దర్శించుకోవాలి అనుకునే వారు.. ఒకరోజు ముందుగానే టోకెన్లు తీసు కోవాల్సి ఉంటుంది.

## కోనాయపల్లి గుడిలో మంత్రి హరీష్ రావు పూజలు

**సిద్దిపేట,ఫిబ్రవరి14(ఆర్ఎన్ఎ):** సిద్దిపేట జిల్లా కోనాయపల్లి వెంకటేవ్వరాలయంలో ఆలయ ప్రతిష్ఠ ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్ రావుకు ఎంతో ఇష్ట దైవమైన ఆలయంగా ప్రసిద్ధిగాంచిన కొనాయపల్లి పద్మావతి గోదా సమేత వేంకటేశ్వర స్వామి ఆలయ పునః ప్రతిష్ఠ మహోత్సవానికి మంత్రి హరీశ్ రావు హాజరయ్యారు. సోమవారం వేకువ జామునే మంత్రి పట్టు వస్త్రాలు ధరించి ఆలయానికి విచ్చేశారు. పండుగ వాతావరణంలో జరిగిన ఆలయ పునః ప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా.. వేద పండితుల సమక్షంలో జరిగిన హోమ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వేంకటేశ్వర స్వామివారి గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## యాదాద్రి పాతగుట్టలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

### మనుమంత వాహన సేవలో రాముడిగా స్వామి దర్శనం

**యాదాద్రి,ఫిబ్రవరి14:** యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి అనుబంధ అలయమైన పాతగుట్ట నారసింహ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. సోమవారం ఉదయం స్వామి వారు హనుమంత వాహన సేవలో శ్రీరాముడిగా భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారి సేవను పాతగుట్ట ఆలయ తిరువీధుల్లో ఊరేగించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎన్ గీత, ప్రధానార్చ కులు మోహణాచార్యులు, ఆలయ అధికారులు భాస్కర్, రఘు పాల్గొన్నారు.



## శ్రీ భక్త మార్కండేయ దేవాలయం బ్రహ్మోత్సవాలలో ఘనంగా శివ కల్యాణం

**జగిత్యాల ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రముఖ శ్రీ భక్త మార్కండేయ దేవాలయం 46వ బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం శివ కల్యాణ వేడుకలను కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో వేద పండితుల ఆధ్వర్యంలో అంకురార్పణ, ధ్వజరోహణ, శివ పార్వతుల కళ్యాణం అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళ్యాణ మండపంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య కల్యాణ వేడుకలను అంగరంగ వైభవంగా జరిపించారు. సాయంత్రం అగ్నిప్రతిస్థాపన స్థాళిపాక, స్థాపిత దేవత హోవనం,ప్రదానం మంగళహరతి, మంత్రపుష్పం ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం, ఉత్సవ కమిటీ సభ్యులు, దేవాలయం ప్రధాన అర్చకుల మేడిపల్లి శ్రీనివాస్, సభపతి తిగుళ్ల విషు శర్మ, ఆంజనేయులు, భక్తులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల పెండింగ్ జీతాలు చెల్లించాలి

### - బండారి శేఖర్ డిమాండ్

**కరీంనగర్ ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ముందు జనవరి పెండింగ్ జీతాలు చెల్లించాలని ఆరు నెలల ఏరియర్స్ చెల్లించాలని, ఈఫిఫ్ లో కార్మికుల పేర్లు సరిచేయలని ధర్నా



చేయడం జరిగింది. ఈ సందర్బంగా మున్సిపల్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండారి శేఖర్ ధర్నాకు హాజరై మాట్లాడుతూ.... ప్రతి నెల 5వ తేదీలోపు వేయాల్సిన జీతాలు అధికారులు నిర్లక్ష్యంగానే కార్మికులకు జీతాలు రాలేదని విమర్శించారు. జీతాలు లేక కార్మికులు ఇంటి అద్దెలు, నిత్యావసర వస్తువులు కొనలేక తీవ్రఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పెండింగ్ లో ఉన్న జనవరి నెల జీతాలు, ఆరు నెలలు ఏరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జనగామ రాజమల్లు నగర ప్రధాన కార్యదర్శి కవ్వంపల్లి రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ పోచయ్య ఎండి అజ్జు, అంకుష్, మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు రాయికంటి శ్రీనువాష్ , మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## క్రికెట్ కిట్ అందచేసిన ఎమ్మెల్యే విద్యా సాగర్ రావు

**మల్లాపూర్ ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** క్రీడలతో పాటు సామాజిక సేవ కార్యక్రమాలలో యువత ముందుండాలని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్ రావు అన్నారు. ఈ రోజు ఎమ్మెల్యే



కార్యాలయంలో రేగుంట ఆల్ యూత్ అసోసియేషన్ & స్పోర్ట్స్ క్లబ్ సభ్యులకు క్రికెట్ కిట్ అందచేసిన ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్ రావు. ఈ సందర్బంగా స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుందేళ్ల నర్సయ్య, రేగుంట ఆల్ యూత్ అసోసియేషన్ %ు% స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షుడు బందెల నరేష్, ప్రధాన కార్యదర్శి ఏలేటి శేఖర్ రెడ్డి, కోశాధికారి వేములవాడ దేవరాజం, స్పోర్ట్స్ క్లబ్ ఇంచార్జ్ లు మోతె రమేష్, నల్ల వినోద్, బొల్లారపు వినోద్, మారుతి, కిరణ్, రఘు, నరహరి, కళ్యాణ్, భైర, రాజు, నేరెళ్ళ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ, టీజియస్ పోరాట ఫలితమే పాలకుర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు

**జనగామ ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):** ఎస్ఎఫ్ఐ, టీజీయస్ పోరాటం ఫలితంగానే పాలకుర్తి నియోజకవర్గానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిఎం మంజూరు చేశారని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దడిగే సందీప్ అన్నారు. సోమవారం పాలకుర్తి మండల కేంద్రంలో విశ్వాస్ డిగ్రీ కాలేజ్ నుండి రాజీవ్




చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు.

అనంతరం సందీప్ మాట్లాడుతూ.... 2018 సంవత్సరం ఎన్నికల్లో కెసిఆర్ పాలకుర్తికి వచ్చి ఎర్రబెల్లి దయాకర్ రావును ఎమ్మెల్యేగా గెలిపిస్తే మండలానికి జూనియర్ కాలేజ్, డిగ్రీ కాలేజీ ఇస్తానన్న హామీ నిమ్మకు నీరెత్తినట్టుగా ఉండిపోయిందని, ఎస్ఎఫ్ఐ, టీజియస్ ఆధ్వర్యంలో బుధవారం రాస్తారోకో చేసిన పోరాటంగానే రాష్ట్ర వ్యాప్తంగా మంచి ప్రభావం పడడంతో కలెక్టర్ కార్యాలయం ఓపెనింగ్ బహిరంగ సభలో మంజూరు చేస్తున్నట్లు ప్రకటించాడనీ అన్నారు. కానీ అది ప్రకటన అయితే పరిమితం కాకుండా అతి త్వరలో కళాశాలను నిర్మాణం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జనగామ మండల కార్యదర్శి రమేష్, పాలకుర్తి మండల నాయకులు సందీప్, ఐద్వా సంఘం నాయకులు పూజ, రమ్య, మాధవి, కవిత పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com